సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
16 అక్టోబరు 2016

మేరా ఇస్రో మహాన్ హై



చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు

చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

ప్ర: దేశంలో సగం జనాభా కల్గిన బీసీల కోసం బడ్జెట్‌లను ఎందుకు ప్రవేశపెట్టటడం లేదు. సమైక్య రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్లు చట్టబద్ధం చేశారు. బీసీలకు, వారి అభివృద్ధికి రాజ్యాంగపరంగా గాని, బడ్జెట్ల రూపకల్పన ద్వారా గాని ఇలాంటి చట్టబద్ధ హక్కులు కల్పించలేదు. సగం జనాభా ఉన్న బీసీల కోసం, 16 శాతం ఉన్న ఎస్సీలకు కేటాయించిన బడ్జెట్‌తో పోల్చితే 4వ వంతు కూడా కేటాయింపులు జరగడం లేదు ఎందుకు?

–ఎం.జనార్ధన్, ఎడపల్లి, నిజామాబాద్

జ: బీసీల అభివృద్ధికి శాస్త్రీయ దృక్పథంతో ప్రణాళికలు రూపొందించి అమలులోకి తేవాలంటే దామాషా ప్రకారం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలి. తెలంగాణ రాష్ట్రం తన పరిధిలోనే బీసీ సంక్షేమ లక్ష్యాలన్నీ సాధించడం సాధ్యం కాదు కనుక, కేంద్రం 50 శాతం బడ్జెట్ నిధులను బీసీల కోసం కేటాయించి విడుదల చేసినపక్షంలో అన్ని రాష్ట్రాల్లోనూ వీరి ఎదుగుదల సాధ్యపడుతుంది. బీసీలకు అభివృద్ధిలో భాగ స్వామ్యం లేకుండా ఈ దేశం అభివృద్ధి చెందడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని గుర్తించిన ముఖ్య మంత్రి చంద్రశేఖర్‌రావు వారి సర్వతోముఖాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. 70 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా 50 శాతం జనాభా కల్గిన ఓబీసీలకు ఇంత వరకు కేంద్రంలో ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖలేదు. బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేయాలని ప్రధాన మంత్రి మోదీకి కేసీఆర్ స్వయంగా విజ్ఞప్తి చేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. సబ్ ప్లాన్ పేరిట కేంద్రం నిధులిస్తే తప్ప బీసీలకు ప్రత్యేకంగా కేటాయిం చడం, ఖర్చుపెట్టడం, అభివృద్ధిపర్చడం సాధ్యం కాదు. కేంద్రం నిధులు కేటాయిం చడంతో పాటు అవి దారి మళ్లకుండా క్షేత్రస్థాయి ఖర్చును పరిశీలించే అధికారం, కేంద్ర, రాష్ట్ర బీసీ కమిషన్‌లకు రాజ్యాంగపరంగా కల్పించడం అవసరం. జాతీయ స్థాయిలో చూసినప్పుడు 16 శాతం దాకా పట్ట భద్రులున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలలో పట్టభద్రులశాతం మూడున్నర మాత్రమే ఉన్నదని 2014 జులై 3న కేంద్రం ప్రకటించిన గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వర్గాలను అభివృద్ధిలో భాగస్వాములను చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు, ప్రత్యేక బడ్జెట్‌లు, ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళి కలను, లక్ష్యాలను అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా అమలు జరపడానికి కేంద్రం పూనుకోవడం అవసరం.

జాతీయ బీసీ కమిషన్‌కు ఎన్నికల సంఘం, కాగ్, సుప్రీం కోర్టుకు ఉన్నటువంటి రాజ్యాంగబద్ధమైన హక్కులను, న్యాయ నిర్ణయాధికారాలను సమకూర్చి ప్రతి దశలో రిజర్వేషన్లు అమలు జరపడాన్ని పర్యవేక్షిస్తూ, ఉల్లంఘించినవారికి శిక్షలు విధించే అధికారం కూడా అప్పగించినప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. అలా చేసినపక్షంలో సగం జనాభాగా ఉన్న బీసీలు పదేళ్ళలోనే అన్ని రంగాల్లో సగం వాటాను పొందడం సాధ్యపడుతుంది. అది జరగనంతవరకూ పదిహేను శాతం జనాభా గల కొందరే డెబ్భై శాతం ఆక్రమిస్తూంటారు. బీసీ ప్రధానిగా ప్రాచుర్యంలోకి వచ్చిన నరేంద్ర మోడి ఈ విషయంలో చొరవ తీసుకొని నిర్ణయాలు చేస్తే కొన్ని రంగాలలోనైనా బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన వి.పి.సింగ్, పి.వి. నరసింహారావుల వలె చరిత్రలో నిలిచిపోతారు.

అనేక విషయాల్లో, చైనా, అమెరికాలతో పోటీపడుతున్న మన దేశం అభివృద్ధిలో ఎందుకు పోటీ పడలేకపోతున్నది? అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు భారీగా ఖర్చుచేస్తున్నట్లు చెప్తున్నప్పటికీ లబ్దిదారులకు 15 శాతం కూడా నిధులు చేర డం లేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన సర్వేలో చెబుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలలో సగం మంది దినసరి కూలిమీద పొట్టపోసుకుంటున్నట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. విద్య, వైజ్ఞానిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక రంగాలన్నిటా బీసీలు ఎదిగినప్పుడే దేశం సంపన్నరాజ్యంగా ఎదుగుతుంది. సగం జనాభా కోసం ప్రత్యేక బీసీ బడ్జెట్ ప్రవేశపెట్టే విధంగా చట్టం చేసి, బీసీ కమిషన్‌కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలి. వచ్చే బడ్జెట్ నుండి జనాభా నిష్పత్తి ప్రకారం ఎంతైనా బడ్జెట్ కేటాయించ డానికి తెలంగాణ ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తం చేయడం ఆహ్వానించదగిన పరిణామం.

ప్ర: కశ్మీర్ లోయలో జిహాదీ హింసాకాండకు కారణం కశ్మీరీల ఆజాదీ (స్వాతంత్ర్య కాంక్ష)యేనని వివరిస్తున్నారు. అయితే కొంత మంది విద్యావంతులయిన అమెరికన్ ముస్లింలు కులీన వర్గాల క్లబ్‌లలో విచక్షణారహితంగా కాల్పులు జరప డం, నూయార్క్ మహానగర కూడలిలోను, సబ్‌వే రైళ్ళలోను బాంబులు పేల్చడం ఎందుకు చేస్తున్నారు? ఇవన్నీ చాలావరకు కొంత మంది, ముఖ్యంగా ఇటీవలే ఇస్లాంకు మతాంతరీకరణ అయిన వారు వ్యక్తిగత చొరవతో పాల్పడుతున్న దురాగతాలే. మరి అఫ్ఘానిస్తాన్, పాకిస్థాన్‌లో ముస్లింలే తోటి ముస్లింలను ఎందుకు హతమారుస్తున్నారు?

జ: ఈ దేశాలలోని సామాన్య ప్రజలు తీవ్రవాద ఇస్లామిక్ భావజాలంతో ప్రభావితమవుతున్న వారే. ఈ భావజాలం పేద రికాన్ని కూడా వరించేలా అనుయాయులను ప్రోత్సహిస్తుంది. తీవ్రవాద ఇస్లామిక్ భావజాలం, హింసాకాండ పాక్ పౌర సమాజాన్ని శిథిలం చేస్తుందని ఇటీవల ఒక ప్రముఖ భారతీయ దినపత్రిక వ్యాఖ్యానించింది. ఆ కారణంగానే పాక్ ఆర్థిక వ్యవస్థ భారత కంటే చాలా వెనుకబడిపోయిందని కూడా ఆ పత్రిక పేర్కొంది. ఉగ్రవాద సంబంధిత హింసాకాండకు పాక్‌లో చనిపోతున్న పౌరులు, భద్రతా సిబ్బంది సంఖ్య భారతలో కంటే 80 రెట్లు ఎక్కువ అని ఆ పత్రిక పేర్కొంది. అమెరికా నుంచి పాకిస్థాన్‌కు అందుతున్న ఆర్థిక, సైనిక సహాయం 2011లో 350 కోట్ల డాలర్ల నుంచి 2015లో 105 కోట్ల డాలర్లకు తగ్గిపోగా, 2016లో ఆ సహాయం 100 కోట్ల డాలర్లు మేరకు కూడా ఉండబోవడం లేదని ఆ పత్రిక వివరించింది. సాఫ్ట్‌వేర్ ఎగుమతులతో భారత ఏటా 6000 కోట్ల డాలర్ల ఆదాయాన్ని ఆర్జిస్తూ అంతర్జాతీయ సమాజం ప్రశంసలను పొందుతుండగా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఎగు మతి చేస్తూ ప్రపంచ దేశాల ఖండన మండనలకు గురౌతుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

లెజెండ్

కుట్టు మిషన్‌కు ఆద్యుడు



ఆధునిక యుగములో కుట్టు మిషను లేని జీవితము ఊహించలేము. మొదట్లో కుట్టు పని అంతా చేతితోనే జరిగీది. కుట్టు మిషను కనిపెట్టిన తరువాత ముఖ్యంగా దర్జీ పని వారి జీవితాలు ఎంతో సుఖమయమయ్యాయి. ఐజాక్ మెరిట్ సింగర్ (అక్టోబర్ 27, 1811 జులై 23, 1875) ఈ రోజు మనము వాడుతున్న కుట్టు మిషను రూపకర్తగా చెప్పుకొవచ్చు.

ఐజాక్ మెరిట్ సింగర్ (అక్టోబర్27,1811 – జులై 23, 1875) మెరిట్ కన్నా ముందుగా కుట్టుమిషన్ కనిపెట్టింది ఎలియాస్ హోవే అని అమెరికా పేటెంట్ల చట్టం తీర్పు ఇచ్చినా హోవే మిషను కన్నా ఎంతో సులువైన మిషను కనిపెట్టింది మాత్రం నిస్సందేహంగా సింగరే.

ఎలియాస్ హోవే సింగర్.

ఐజాక్ సింగర్, అమెరికా, న్యూయార్క్ రాష్ట్రంలోని పిట్స్ టౌన్ అనే ఊళ్ళో, 1811, అక్టోబర్ 27న ఆడమ్ సింగర్, రూత్ బెన్సన్, అనే జర్మనీ నుండి వలస వచ్చిన యూదు దంపతులకు ఆఖరి బిడ్డగా జన్మించాడు. ఈయన జీవితంలో మొత్తం మూడు పెళ్ళిళ్ళు చేసుకుని, 18 మంది పిల్లల్ని కన్నాడు. ఎక్కడా నిలకడగా ఉండేవాడు కాదు. మొదట్లో ఆయన దాయాదుల వద్ద పని చేసినప్పుడు నేర్చుకున్న యంత్రాల విషయాలతో బాగా సంపాదించాడు. ఈయన కనిపెట్టిన వాటిలో రాళ్ళకి బెజ్జాలు వేసే మర, రంపపు కోత మిషను, కుట్టు మిషను ఉన్నాయి.

కుట్టు మిషను రకాలు:

కుట్టు మిషను అనేది అసలు కనిపెట్టిన తర్వాత, దాంట్లో రకరకాలు కని పెట్టటం మొదలైంది. లాక్ స్టిచ్ మామూలుగా మన ఇళ్ళల్లో వాడే మిషను ఈ రకానికి చెందింది. దీంట్లో రెండు దారాలు వాడతారు. ఒక దారం పైన ఉంటుంది. రెండవది కింద బాబిన్ లో ఉంటుంది.

కుట్టు ఎలా పడుతుంది

గొలుసు కుట్టు :

మన ఇళ్ళల్లో ఆడవాళ్ళు గుడ్డ మీద బొమ్మలు కుట్టటానికి వాడతారు. దీన్ని కుట్టటానికి ఒకటి లేదా రెండు దారాలు వాడతారు. ఈ రకం మిషన్లు, సిమెంటు, ధాన్యం, పాకేజీ సంచులు కుట్టటానికి ఎక్కువగా వాడతారు. ఈ రకం మిషన్ని తయారు చేసింది మొదట జేమ్స్ ఎడ్వర్డ్ అల్లన్ గిబ్స్ 1829–1902

ఓవర్ లాక్ :

మనం ప్యాంట్లు కుట్టించుకున్నప్పుడు లోపల కచ్చు దారాలు విడిపోకుండా ఒక రకం కుట్టు వేస్తారు. అదే ఓవర్ లాక్. ఈ మిషన్ని ప్రతీ దర్జీ దగ్గరా చూడవచ్చు. జోసెఫ్.ఎమ్.మెర్రో 1877లో మొదటి ఓవర్ లాక్ మిషన్ తయారు చేశాడు.

మెర్రో ఓవర్లాక్ మిషను:

కవర్ కుట్టు ఈ రకం మిషన్లు పెద్ద పెద్ద బట్టలు కుట్టే పాక్టరీలలో కనిపిస్తాయి. వీటిలో ఆరు అంతకన్నా ఎక్కువ సూదులు కూడా ఉంటాయి. జిగ్ జాగ్ ఈ రకం కుట్టు కుట్టె మిషన్లు మనం ఆడవాళ్ళ దర్జీల దగ్గర చూస్తుంటాం. చీరల అంచులూ అవీ కుట్టటానికి వాడతారు.

గుడ్డని జరిపే విధానాలు:

మిషనులో సూది, బాబిన్, లూపర్ కాకుండా కుట్టు పడేటప్పుడు, గుడ్డ ముందుకు జరగడానికి పాదం ఉంటుంది. ఇలా గుడ్డ జరగే పద్ధతిని ఫీడింగ్ అంటారు. అవి షుమారు నాల్గు రకాలు.

గుడ్డ జరిపే పాదం:

డ్రాప్ ఫీడ్ ఇక్కడ గుడ్డ కింది భాగంలో డాగ్స్ అనేవి గుడ్డని జరువుతుంటాయి. మన ఇళ్ళల్లో వాడే మిషన్లన్నింటికీ ఇదే పద్ధతి.

నీడిల్ ఫీడ్ :

ఇక్కడ గుడ్డ జరుపటానికి సూదులనే ఉపయోగిస్తారు. ముఖ్యంగా ఫాక్టరీలలో జారిపోయే తత్వం ఉన్న మెటీరియల్ని, కుట్టటానికి ఈ పద్ధతి ఉపయోగిస్తారు.

వాకింగ్ ఫుట్ :

ఇక్కడ గుడ్డని జరుపటానికి ఒకటి లేదా రెండు పాదాలు ఉంటాయి. ఈ పద్ధతి హెవీ డ్యూటీ మిషన్లలో వాడతారు.

మాన్యువల్ ఫీడ్ :

ఎంబ్రాయిడరీ పని వాళ్ళు ఎక్కువగా ఈ పద్ధతిని ఉపయొగిస్తారు.



శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం

నేను...

ఒక మాట చెప్పనా నేను తొలిసారిగా ...
నా మనసులోని భావాలను
పంచుకుంది నీతోనే..
కలిసి ఆడుకున్నాం...కలిసి పాడుకున్నాం...
చిన్న నాటి సంగతులను గుర్తు చేసుకున్నాం..
నేను ఎన్నటికీ మరువ లేను ఆ మధుర జ్ఞాపకాలు...
నా గుండెలో ఎప్పటికీ భద్రంగా ఉంటావు....
నీవెవరంటే...నాలోని నీలోనేను
నేనెవరంటే నీలోని నీలో నేను...



మినీ కవిత

ఆకాశవనంలో కాసేపు విహరిస్తున్నా
నక్షత్ర క్షేత్రంలో ధృవతారలా నిలుచున్నా
నిన్ను చేరుకోలేక, నిజం జీర్ణించుకోలేక
నీ అనురాగార్థుడిగా ఈ దనుజ లోకంలో
మిగిలిన నేను నీ ప్రేమకు అవశేషం....

రన్నింగ్ వాయిస్

పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.



వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి.వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–వెంకట్, గొల్లపూడి

'కూని'రాగాలు

విజయంతో అహంకారం వరం కాకూడదు..!
అహంతో ప్రతీకారం తోడు కాకూడదు..!!

ప్రచారంతో వ్యక్తిత్వాన్ని బలపరచుకోలేవు..!
ప్రలోభంతో ప్రయోజనాన్ని పొందలేవు..!!

కారణాలు విలువలకు లోబడి ఉండాలి..!
విలువలు అవసరాలకు దూరంగా ఉండాలి..!!

మాటలతో సంబంధాలు మెరుగుపడాలి..!
బంధాలతో మనసులు ముడిపడాలి..!!

కాలం కలిసిరాకపోతే కర్మను నిందించవద్దు..!
కర్మను అనుసరిస్తే కాలంతో అవసరంరాదు..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

నిర్దోషి..

'నువ్వు రెండు పెళ్లిల్లు చేసుకున్నావని రుజువు కాలేదు. కాబట్టి నిన్ను నిర్దోషిగా విడుదల చేస్తున్నాను. నువ్వు ఇంటికెళ్లొచ్చు' జడ్జి తీర్పిచ్చాడు.
' ఆ ఇద్దరు ఇళ్లలో ఎవరింటికెళ్లాలి' అని అసహనంగా అడిగాడు ముద్దాయి

తేలికైన మనసు...

'సారీ రాజేష్.. మా వాళ్లు నా పెళ్లి నిశ్చయించారు' అంది బాధగా
'నిజంగానా.. నీమాట విన్నాక నా మనసు తేలికయింది' ఆనందంగా అనేసి నాలిక కర్చుకున్నాడు .

రెండింటికీ తేడా లేదు

హీరో : నువ్వు మేకప్‌మ్యాన్‌గా నా దగ్గర ఉద్యోగం చేస్తానంటున్నావు కదా... ఇంతకీ నీకు ఇంతకుముందు ఏదైనా అనుభవం ఉందా...
మేకప్‌మాన్ : భలేవారే సార్ ఇంతకుముందు నేను తాపీమేస్త్రీగా చేసినప్పుడు ఎన్ని గోడలకు ఈ చేత్తో రంగులు వేయలేదు. దానికీ దీనికీ అట్టే తేడాలేదనుకోండి...


మూడు...నిద్రలు

వెంగళప్ప : బాబూ...మూడు నిద్ర మాత్రలు ఉంటే ఇవ్వవూ...
పనిచేసే కుర్రాడు : మూడు నిద్ర మాత్రలే ఎందుకు కావాలి...
వెంగళప్ప : మాది పొరుగూరు... కొత్తగా పెళ్లయింది. మూడు నిద్రలు చేయాలని చెప్పి మా వాళ్లు ఇక్కడి పంపారు. నాకు కొత్త ప్రదేశంలో నిద్రపట్టదు. అందుకని.

ఫ న్ చ్








నా రు

జ్ఞానం, విజ్ఞానం సంపాదించుకోవాలని అందూ అభిలషించేవారే. అయితే వాటికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారెవ్వరూ లేరు. -జువెనల్



ఒక పద్నాలుగేళ్ళ అమ్మాయి. అప్పుడప్పుడే యవ్వనము లోగిలి లోకి అడుగుపెడుతున్న చిన్నారి. జీవితవు కొత్తమలువులో కొత్త చివుళ్ళు ..నూతన యవ్వన కోరికలు .. జీవిత కలలు ఒక్కొక్కటిగా మదిలో రూపుదిద్దుకుంటున్న అందాల బొమ్మ. తల్లిదండ్రుల ప్రేమచాటున పెరుగుతున్న లేత మొగ్గ. లోకం మంచో చెడో తెలియని అమాయకురాలు. మనుషుల మనసుల్లో ఉన్న కుళ్ళుని పసిగట్టలేని పసిపాప.గలగలా నవ్వు, సెలయేటి వేగం ఆమె సొంతం. వుట్టినరోజుకి గిఫ్ట్ గా వచ్చిన కెమెరా అంటే బాగా ఇష్టం.దాంతో చక చకా పోటోలు తీస్తూఏనుగులూ, ఖడ్గమృాఎగాల్లాంటి అడవిజంతువులని ఫోటోలు తీసే వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ కావాలని నిర్ణయించుకుంది. అదో యవ్వనవు కల...అదే ద లవ్ లీ బోన్స్ చిత్ర కథ...



ది లవ్లీ బోన్స్



చావు తరవాత జీవితం ఉంటుందా ??
అనేది ప్రతి మతగ్రంధాల్లోనూ చర్చించారు. ఒక్కోరు ఒక్కో విధంగా తమ మత విశ్వా సలకనుగుణంగా రాసుకు న్నారు. అయితే విచిత్రంగా అన్నిట్లోనూ స్వర్గమూ.. జెన్నత్..హెవెన్ అని ఒకానొక ఆనందకరమైన ప్రదేశం ఉంటుందనీ.. అలాగే నరకం.. హెల్.. అనే బాధకరమైన ప్రదేశం ఉంటూాందనీ రాసుకున్నారు. ఎవ్వరినీ నొప్పింపక ఇతరులకి చేతనైన సహాయం చేస్తూ పుణ్యం దక్కించు కున్నవాళ్ళు చచ్చాక స్వర్గం చేరి ఆనందపడతారనీ.. తరులని దోచుకుంటూ.. పీడిస్తూ ..హాని తలపెడుతూ బతికిన వాళ్ళు చచ్చాకా నరకానికి వెళ్ళి ఆ పాపాలకి శిక్షఅనుభవిస్తారనీ నమ్మారు.

అయితే మనం దేవుడు నిర్ణయించినట్టు ..మన ఆయుష్షు తీరాక చస్తున్నామా.. లేక కొన్ని సార్లు ముందే చస్తు న్నామా తెలియదు. ఒక వ్యక్తి ఎనభై ఏళ్ళు బతికి ..మెల్లిగా ఆరోగ్యం క్షీణించి చనిపోతే అతడు సంపూర్తిగా జీవించి నట్టుగానూ, బాల్యంలోనో.. యవ్వనంలోనో.. మధ్యస్థం లోనో ఏదో ప్రమాదం బారినపడి చనిపోతే అయుష్షు తీరక మధ్యలోనే చనిపోయినట్టు పరిగణించ కతప్పదు. ఒకవేళ ఈ చావుకూడా దేవుడు నిర్ణయించిం దేనా లేదా అనేది మనకి తెలియదు. ఒకవేళ దేవుడే అలా నిర్ణయిస్తే అలా అర్ధాంతరంగా చావెందు కిస్తాడూ అనేది ఏ మత గ్రంధాలు చెప్ప లేదు, చెప్పినా నమ్మ లేము. ఎందు కంటే అర్ధాంత రంగా చనిపోయే చావును ఎవ్వరూ ఆక్సెప్ట్ చేయలేరు. ఒకవేళ అది దైవ నిర్ణయమే ఐతే ఆ దేవుడిని కూడా దిక్కరించక ,నిగ్గ దీయక తప్పదు. మనల్ని ఒకరు చం పినా.. ప్రమా దంలో చనిపో యినా మనకి మనం చేసుకున్న తప్పిదాల ప్రకారం చని పోయినా. అలాంటి చావు తరవాత మనం ఎక్కడికి పోతాం? అటు పాపమో వుణ్యమో సంపూర్తిగా చేయనే లేదు. మనలెక్క మధ్యలోనే వదిలేయ ుబడింది కదా?? అ లెక్క తేల్చేదెలా..ఆ ప్రకారం మనకి న్యాయం జరిపేదెవరు ?? .ఏమో,.. చావుతరవాత జీవితం ఎలా ఉంటుందో..ఏం ఉంటుందో.. ఎవ్వరికీ తెలియదు. మతగ్రంధాల్లో చెప్పి నవి ఊహాగానాలు అని మాత్రం చెప్పవచ్చు. నాపేరు సుసీ సాల్మన్.. ప్రమాదవశాత్తూ ఏదో కట్టెవుల్లని మింగేసిన తమ్ముడిని కాపాడినప్పుడు అమ్మమ్మ అంది ఎవరిప్రాణాలైనా కాపాడినవాళ్ళు ఎక్కువ కాలం ఆనం దంగా గడువుతారూ అని.కానీ మా అమ్మమ్మ చెప్పినవి ఏవీ జరగనట్టు. ఇది కూడా జరగలేదు.. ఎందుకంటే నేను నా పద్నాలుగవ ఏట 1973 వ సంవత్సరం డిసెం బరు 6 హత్య చేయబడ్డాను.. అని తన కథని మొదలు పెడుతుంది సుసీ. సుసీ ఎందుకు చంపబడిందీ.. ఎవరు చంపారూ..ఎలా చంపారూ.. చనిపోయింతరవాత సుసీ ఎక్కడికి వెళ్ళింది..ఏం చేసిందీ.. ఎంత బాధపడిందీ.. దేనికోసం ఆరాటపడిందీ అనేది సినిమా.

ఇది అర్ధాంతరంగా చంపబడిన అమాయకపు అమ్మాయి ఆత్మ ఘోష.. భరించలేని భాధ. మూగవేదన. అరణ్య రోదన. ఒక పెద్దమనిషిలా కనపడే రాక్షసుడి చేతిలో చంపబడ్డ చిరుమనసు పడే వేదనా కావ్యమే ఈ సినిమా.!!

ఇది ఊరికే టైంపాస్ కో.. ఎంటర్టినింగ్ కో చూసేసినిమా కాదు.. అలా చూస్తే మీకేం దక్కదు. దీన్ని చూడటానికి మీరు సుసీ మనసు తెలియాలి. ఆమె దృక్కోణం అర్థం కావాలి. మీరు సుసీగా మారాలి. .. మీరే సుసీ గా అయి చూస్తేమాత్రం మీ మనసుకి కన్నీటీ అభిషేకం చేయబడి ఆత్మజ్ఞానంభోదపడుతుంది. సహానుభూతి అర్థం తెలియవస్తుంది.

ఇహ ఈ సినిమాని గురించి రివ్యూలు చదివితే.. గొప్ప సినిమాఅని ఎక్కడా చెప్పరు. లార్డ్ ఆఫ్ ద్ రింగ్స్ అందించిన పీటర్ జాక్సన్ ఫైల్యూర్ అటెంప్ట్ అనే ఉంటుంది చక్కని నటీనటులని వాడుకోలేదు. గ్రాఫిక్స్ ఉండటం వల్ల బావుందని పిస్తుందిగానీ కథే లేదు. అనే ఉంటాయి జనాల అభిప్రాయాలు.

కానీ చావు తరవాత జీవి తం ఎలా ఉంటుందో ఎవ రికి తెలుసు గనక కథ సరిగ్గా ఉంటుంది ? అది ఇలాగే ఉంటుంది అనేదా నికి ఎవరు చూసొచ్చారు గకన అది రియాలిటీకి దగ్గరగా ఉంటుంది ? సో ఇది వ్యూర్లీ కాల్పనిక కథ. ఆ కాల్పనిక వాతావర ణం లోకి చేరిన ఒక అమ్మాయి ఆత్మగా పడే తపన. సినిమా టిక్‌గా ఇందులోని విలన్‌ని చంపి ఎవ్వరూ పగ తీర్చు కోలేరు..కనక సినిమాటిక్ రసప్రాప్తి ఉండదు. మామూలు సిని మాలు ఎప్పుడూ వస్తుంటాయి. ఇలాంటి కథలూ.. ఇలాంటి సినిమాలూ అరుదు. విజువల్లీ స్టన్నింగ్. సుసీగా చేసిన తన అంద మైన మొహం తో అద్భుత నటనతో సిని మాకి జీవంపోసింది. అదే పేరుతో రాసిన నవలని పీటర్ జాక్సన్ సినిమాగా తీయటం, అతని దృశ్యీక రణ.. కాల్పనిక జగత్తు ఆకట్టుకుంటుంది. సినిమా విజయం సాధిం చిందా లేదా అన్నది పాయింట్ కాదు,ఇలాంటి కథలని పట్టుకొని సినిమాతీయటమే గొప్ప సాహసం..ఆ సాహసమే విజయం. !!!!

సో ఇది వ్యూర్లీ కాల్పనిక కథ. ఆ కాల్పనిక వాతావరణం లోకి చేరిన ఒక అమ్మాయి ఆత్మగా పడే తపన. సినిమా టిక్‌గా ఇందులోని విలన్‌ని చంపి ఎవ్వరూ పగ తీర్చు కోలేరు..కనక సినిమాటిక్ రసప్రాప్తి ఉండదు.మామూలు సినిమాలు ఎప్పుడూ వస్తుంటాయి. ఇలాంటి కథలూ.. ఇలాంటి సినిమాలూ అరుదు. విజువల్లీ స్టన్నింగ్. సుసీగా చేసిన తన అందమైన మొహంతో అద్భుత నటనతో సిని మాకి జీవంపోసింది.అదే పేరుతో రాసిన నవలని పీటర్ జాక్సన్ సినిమాగా తీయటం, అతని దృశ్యీకరణ..

MOVIE	:	THE LOVELY BONES
Directed by	:	Peter Jackson
Produced by	:	Peter Jackson Fran Walsh Carolynne Cunningham Aimée Peyronnet
Screenplay by	:	Peter Jackson Fran Walsh Philippa Boyens
Based on	:	The Lovely Bones by Alice Sebold
Starring	:	Mark Wahlberg Rachel Weisz Susan Sarandon Stanley Tucci
Music by	:	Brian Eno
Cinematography	:	Andrew Lesnie
Edited by	:	Jabez Olssen
Release dates	:	November 24, 2009 December 11, 2009 (United States)
Running time	:	135 minutes Country United States
Language	:	English
Budget	:	$65 million
Box office	:	$93.6 million





అలవాటు అనేదాన్ని అరికట్టకపోతే, అది త్వరలోనే ఒక అవసరంగా మారిపోతుంది.-సెయింట్ ఆగస్టిన్





ఆయన అక్షరాలు గోదావరిలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు. ఆయన సినిమాలు గోదావరి ఇసుక తిన్నెల్లో నర్తించే అప్సరసలు. దర్శకుడు వంశీ దగ్గర ఆ నది పేరెత్తితే చాలు.. ఒక ప్రవాహంలా ఉప్పొంగే అనుభూతులు, అనుభవాలను చెప్పుకొస్తారు.ఆయన హృదయం ఉప్పొంగే గోదారి తరంగం... గోదావరి అంటే ఎంతగా ప్రేమను పెంచేసుకున్నాడంటే...ఆయన తీసిన ప్రతి చిత్రం గోదావరి నేపథ్యమే...వంశీకి గోదావరికి ఏదో జన్మజన్మల అనుబంధం ఉండే ఉంటుంది. ఈ గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఒక్కసారి ఆ గోదావరి వంశీయుడి గురించి తెలుసుకుందాం...

గోదావరి దర్శకుడు





వంశీ తెలుగు సినిమా దర్శకుడు మరియు రచయిత. అసలు పేరు నల్లమిల్లి భామి రెడ్డి .ఈయన సినిమాల కథలు సహజంగా ఉంటూ పల్లె అందాలను ఆవిష్కరిస్తుంటాయి. వంశీ తూర్పు గోదావరి జిల్లా, అనపర్తికి దగ్గరలో ఉన్న పసలపూడి అనే గ్రామంలో 1956, నవంబరు 20న పుట్టి అక్కడే పెరిగారు.. ప్రాథమిక విద్యను అక్కడే పూర్తి చేశారు.



శంకరాభరణానికి అసిస్టెంట్: తెలుగు సినీ చరిత్రలో ఆణిముత్యమైన శంకరాభరణం సినిమాకు వంశీ సహాయ దర్శకుడిగా వ్యవహరించారు. దర్శకుడిగా ఆయన మొదటి సినిమా 1982లో చిరంజీవి, సుహాసిని,రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రధారులుగా నటించిన మంచు పల్లకి అనే సినిమా. ఈ సినిమాకు యండమూరి వీరేంద్రనాథ్ రచయిత. యండమూరి, చిరంజీవి కలయికలో వచ్చిన తొలి చిత్రం ఇదే కావడం విశేషం.

సితారతో బ్రేక్: 1984లో ఆయన రూపొందించిన సితార సినిమా విమర్శకుల మన్ననల నందుకుంది. ఇదే సినిమాతో భానుప్రియ తెలుగు సినిమాకు కథానాయికగా పరి చయమైంది. ఆయన రూపొందించిన చాలా వరకు సినిమాలకు ఇళయరాజా సంగీత దర్శకత్వం వహించారు. వంశీ దర్శకత్వం వహించిన అనేక తెలుగు సిని మాలలో ప్రస్ఫుటంగా కనిపించే అం శాలు కామెడీ మరియు తెలుగువారి వ్యావహారిక పద్ధతులు. గోదావరి పట్ల వంశీకి వున్న ప్రేమ అంతా ఇంతా కానిది. ఆయన ప్రతి సినిమాలో ఏదో ఒక పాత్ర గోదావరి జిల్లాతో సబంధముండి వుం టుంది.

సినీ గురువులు: వంశీపై తెలుగు, తమిళ సినీ దర్శకులు, సాంకేతిక నిపుణులు బాపు, భారతీ రాజా, విశ్వనాథ్, బాలచందర్, పుట్టణ్ణకణగాళ్, ఇళయరాజాల ప్రభావం ఉంది. తాను దర్శకుణ్ణి కావడానికి వీరి ప్రభావమే కారణమని, వీరు తనకు గురువులని పేర్కొంటారు. ఆయన మిస్టరీ సినిమాలపై సుప్రసిద్ధ ఆంగ్ల దర్శకుడు, మాస్టర్ ఆఫ్ సస్పెన్స్‌గా పేరుపొందిన ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ ప్రభావం ఉంది.

గోదావరి ప్రభావం: చిన్నప్పటినుంచి గోదావరి చూస్తూ పెరిగాడు వంశీ. పసలపూడికి అత్యంత దగ్గరలో ఉన్న కోటిపల్లి రేవు వద్ద తోటి స్నేహితులతో ఆటపాటలతో గడిపిన వంశీ తనకు తెలియకుండానే గోదావరి నదిమీద వల్లమాలిన అభిమానాన్ని పెంచుకున్నాడు. తనకు ఎంతగానో పేరు తెచ్చిన సితార నేపథ్యమంతా గోదావరి తీరమే. దేవిపట్నం, వెంకటగిరి పరిసర ప్రాంతాలలో అత్యంత రమణీయ ప్రకృతి అందాలను బంధించి కిన్నెరసాని వచ్చిందమ్మా...వెన్నెల పైటేసి వంటి పాటలతో సంగీత సాహిత్య ప్రియులను ఒక్కసారిగా తనవైపునకు తిప్పుకున్న మహర్షి.

వంశీ కథానాయికలు: బాపు బొమ్మల్లా చారెడేసి కళ్లు...వాలుజడ అచ్చతెలుగు అమ్మాయిగా తీర్చి దిద్దడం వంశీ స్టయిల్. వంశీ సినిమాలలో ఎక్కువగా కథానాయికలకే పేరు వస్తుంది. వంశీ చిత్రాలలో ఎక్కువ చిత్రాలు చేసిన కథానాయిక భానుప్రియ. ఇదే విషయం ఓ సారి పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దర్శకుడు వంశీ ఇలా అన్నారు. ...నా రెండో సినిమాలో యాక్ట్ చేసిన హీరోయిన్‌వి (భానుప్రియ) కొంచెం పెద్ద కళ్ళు, చామన ఛాయ. తనతో ఎక్కువ సినిమాలు చేయడం వల్ల అందరికీ ఆ ఫీలింగ్ అలా ఉండిపోయినట్టుంది. కానీ నిజంగా దీనికో ఫ్లాష్‌బ్యాక్ కూడా ఉంది. నా టీనేజ్‌లో ఓసారి వాల్తేరు-కిరండోలు పాసింజరెక్కా. నిజానికదో బొగ్గు తీసుకెళ్లే గూడ్సు. దానికి నాలుగు పాసింజర్ బోగీలు తగిలించారు. బొడ్డ వర స్టేషన్ తర్వాత టన్నెల్స్ దాటాక త్రైడ అనే చిన్న స్టేషనొస్తుంది. అక్కడంతా ట్రైబల్స్ ఉంటారు. ఓ గ్రూవు నేనున్న పెట్టెలోకి ఎక్కారు. అందులో ఓ అమ్మాయి. బాగా ఛామన ఛాయ, పెద్ద కళ్లు, పెద్ద బొట్టు, పెద్ద జడ. ఒరియాలో పాట పాడ్డం మొద లెట్టింది. అందరూ ముగ్ధులైపోయి డబ్బులి చ్చారు. నేనూ జేబులోంచి రూపాయి తీసి ఆ అమ్మాయి చేతిలో పెట్టి గుప్పిట గట్టిగా మూశా. పెద్దగా నవ్వింది. ఆ నవ్వు, ఆ రూపం ఎప్పటికీ మర్చిపోలేకపోయా. ఆ ప్రభావమే నా కథానా యికల పై పడింది...అంటారాయన.



మర్చిపోలేని మాట: గోదావరిలో వైఫ్ ఆఫ్ వరప్రసాద్ చిత్రీకరణ జరుగుతోందప్పుడు. వంశీ మిత్రులు ఇంద్రగంటి మోహనకృష్ణ, కిరణ్మయి గోదావరిని చూస్తామంటే తనతోపాటు తీసుకెళ్లారు వంశీ.. నది మీదుగా పాపికొండలకు చేరుకున్నాక అదే సినిమాకు డైలాగ్ రైటర్‌గా చేస్తున్న కృష్ణ భగవాన్ మాట్లాడుతూ... ఇక్కడ గాలి స్వచ్ఛం. నీళ్లు స్వచ్ఛం. మట్టీ స్వచ్ఛం. మనిషి కూడా ఇలా స్వచ్ఛంగా ఉంటే ఎంత బావుణ్ణో అని ఆశువుగా అన్నాడట... ఆ మాట ఈనాటికీ గుర్తుండిపోయిందంటారు వంశీ.

అభిరుచులు: ఇష్టమైన డైలాగ్ రైటర్ త్రివిక్రమ్! గంధం నాగరాజు. వంటల గురించి మంచి ఆసక్తి ఉంది. తనకూ చాలా వంటలొచ్చు. వంటలపై ఒక పుస్తకం కూడా రాసే ఆలోచన కూడా ఉంది. టెక్నికల్‌గా లేటెస్ట్ ఆప్స్, డౌన్ లోడ్స్ చేస్తుంటారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ అకౌంట్ కూడా ఉన్నాయి. బాగా నచ్చిన సినిమా ఎ.ఎన్.ఆర్ నటించిన దొంగరాముడు. ఆ మూవీ డైరెక్టర్ కె.వీ.రెడ్డి చాలా పర్‌ఫెక్ట్‌గా స్క్రీన్‌ప్లే రాశారు. పాత తరం హీరోయిన్లలో సావిత్రి, జయంతి, వెన్నెరాడై నిర్మల, కృష్ణకుమారి అంటే బాగా ఇష్టం అంటారు వంశీ. ఇక తనకు ఇష్టమైన ఎవర్‌గ్రీన్ సంగీత దర్శకుడు అప్పటికి...ఇప్పటికి...ఎప్పటికీ ఇళయరాజేనే అని స్పష్టంగా చెబుతారు వంశీ. సినిమాలలో వేషాలు వెయ్యమని అప్పట్లో చాలామందే అడిగారట...కానీ వంశీ మొదటి నుంచి రచనలు...వ్యాసాలపైనే దృష్టిపెట్టేవారు.

అవార్డుల సినిమాలు: సితార, మంచుపల్లకి

వంశీ సినిమాలు: మంచు పల్లకి, ఆలాపన, అన్వేషణ, సితార, లేడీస్ టైలర్, ప్రేమించు పెళ్ళాడు, డిటెక్టివ్ నారద, లాయర్ సుహాసిని, మహర్షి. చెట్టు క్రింద ప్లీడర్. స్వర కల్పన. శీ కనకమహలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్. ఏప్రిల్ 1 విడుదల. లింగబాబు లవ్ స్టోరీ.జోకర్ ప్రేమ కో. వైఫ్ ఆఫ్ వి.వరప్రసాద్, అవును వాళ్ళిద్దరు ఇష్టపడ్డారు. దొంగ రాముడు అండ్ పార్టీ, కొంచెం టచ్ లో ఉంటే చెబుతాను. అనుమానాస్పదం. గోపి గోపిక గోదావరి. సరదాగా కాసేపు, మెల్లిగా తలుపు తట్టింది,

రచనలు: గాలికొండాపురం రైల్వే గేట్, మా పసలపూడి కథలు, రవ్వలకొండ, మా దిగువ గోదావరి కథలు, ఆకుపచ్చని జ్ఞాపకం

వంశీకి నచ్చిన కథలు: ఆనాటి వాన చినుకులు, గోకులంలో రాధ. మంచు పల్లకి, వెన్నెల బొమ్మ, వెండితెర నవలలు.







కొందరు విషయ పరిజ్ఞానం వల్ల మరికొందరు కార్యనిర్వహణ వల్ల విజయం సాధిస్తారు. కాని చాలా కొద్దిమంది మాత్రం ఏమిటో తెలుసుకోవడంలో విజేతలవుతారు. -ఎల్బర్ట్ హ్యూబర్డ్

బిల్డర్ అగ్రిమెంట్ బ్రేక్ చేస్తే



నేను మా మండల అధికారి గారికి సమాచార చట్టం క్రింద గ్రామం యొక్క నక్ష కాపీ పూర్తి వివవరాలతో ఇవ్వమని కోరుతూ రూ॥ 150 లు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొని దాదాపు 6 నెలలు అయ్యింది. అయినా అక్కడ నుండి ఎలాంటి సమాచారం రాకపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారి గారికి గతంలో ఇచ్చిన కాపీ జిరాక్స్, రుసుము చెల్లించిన రశీదుతో కలిపి సమాచార చట్టం ప్రకారం అప్పీలు చేసుకొన్నాను. అయినా ఇంతవరకు ఎలాంటి సమాచారం రాలేదు. ఇప్పుడు నా కేసు వినియోగదారుల చట్టం క్రింద వర్తిస్తుందా లేదా తెలుపగలరు.

– ఎస్. సుబ్బారావు, పోలవరం, ప॥ గో॥ జిల్లా

మీరు సమాచార చట్టం ప్రకారం అప్లికేషన్ పెట్టడం, దానికి రుసుము చెల్లించడం, దానికి సంబంధించిన రశీదును కూడా మీ దగ్గర ఉంచుకోవడం చాలా ఉపయోగకరం. మీరు ఆ రుసుము చెల్లించడంతో మీకు వినియోగఫోరంలో చట్ట ప్రకారం అర్హుడయ్యారు. ఆ రుసుము చెల్లించకపోయి ఉంటే వినియోగదారుల ఫోరం వర్తించేది కాదు. అక్కడ మీరు రెవెన్యూ జిల్లా అధికారిని పార్టీ కింద చేసారు. కనుక మీ కేసు రాష్ట్ర వినియోగదారుల ఫోరంలో వేసుకోవచ్చును. మీకు తప్పక న్యాయం జరుగుతుంది. దానిలో మీకు జరిగిన నష్ట పరిహారం, కోర్టు ఖర్చులు మొదలగునవి వచ్చును. మీకు ఆలస్యం జరిగినందుకు వాళ్లకు జరిమానాతో పాటు శిక్ష కూడ విధించే అవకాశం కూడా ఉన్నది.

★★★

అయ్యా! నేను మా జిల్లాలో ఒక బ్రోకర్ ద్వారా ఒక బిల్డర్ దగ్గర నా యొక్క ఉద్యోగంతో బ్యాంకు లోను తీసుకొని ఒక అపార్ట్‌మెంటులో (2వ ఫ్లోర్‌లో) 1300 చ॥ అడుగుల ఫ్లాట్ కొన్నాను. ఆ ఫ్లాట్‌ను బిల్డర్ నా పేరు మీద రిజిష్టర్ చేసాడు. అప్పుడు బిల్డర్ నాకు టేకు డోర్లు, బయట పక్క గ్రిల్స్ పెట్టి, కారు పార్కింగ్‌తో సహ ఇస్తామని రాసి ఇచ్చాడు. ఇప్పుడు ఆ బిల్డర్ బిల్డింగ్ పొజిషన్ ఇచ్చాడు. కానీ, నాసిరకం డోర్లు పెట్టి తరువాత గ్రిల్స్ కూడా పెట్టనంటున్నాడు. కారు పార్కింగ్ నాకు సేల్ డీడ్‌లో రాసి అదే వేరే వారికి ఇచ్చాడు. అదేంటి అని అడగగా నాకు నష్టం జరిగింది. కనుక వేరే వారికి ఇచ్చాను అని అంటున్నాడు. కావున న్యాయపరంగా నేను ఎవరిమీద ఏ విధమైన చర్య తీసుకొనవలెను. దయచేసి నా సమస్యకు పరిష్కారం చెప్పగలరు.

– శ్రీధర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా

మీరు బిల్డర్ ద్వారా కొన్నారు కాబట్టి మీకు బిల్డర్ మోసం చేసాడు. మీరు డబ్బు ఇచ్చినప్పుడు విలువైన కర్రతో (టేకు) చేసి ఇస్తానని ఒప్పుకొన్నాడు అని, కారు పార్కింగ్ కూడా ఇస్తామని చెప్పి వేరే వారికి ఇచ్చాడని రాశారు. అతని యొక్క లాభనష్టాలతో మీకు సంబంధం లేదు. కావున ఆ విషయాలన్నీ మీకు సంబంధం లేనివి. మీకు జరిగిన అన్యాయం గురించి మాత్రమే మీకు సంబంధం. కావును మీ ఇద్దరి మధ్యలో క్రయ విక్రయ వ్యవహారాలు జరిగినవి. రెండోది మీకు ఒప్పందాలను అతను నెరవేర్చకుండ మోసం చేసాడు. కావున దానికి మీ సమీప పోలీసు స్టేషన్ లేక కోర్టు ద్వారా గానీ బిల్డర్ పై మోసపూరిత కేసు పెట్టగలరు. అదే విధంగా మీరు జిల్లా వినియోగఫోరంలో కూడా కేసు వేయవచ్చు. మీకు తప్పక న్యాయం జరుగును.

> **మీకు జరిగిన నష్ట పరిహారం, కోర్టు ఖర్చులు మొదలగునవి వచ్చును. మీకు ఆలస్యం జరిగినందుకు వాళ్లకు జరిమానాతో పాటు శిక్ష కూడ విధించే అవకాశం కూడా ఉన్నది.**

★★★

నేను మా దగ్గర్లోని ఎలక్ట్రికల్ టీవీ షాపు ద్వారా బజాజ్ ఫైనాన్స్‌లో లోనుతో రూ॥ 46,000 ఎల్‌సీడీ టీవీని వాయిదాల పద్ధతిలో కొన్నాను. కొన్నప్పుడు షాపు యజమాని నాకు రెండు సం॥ల వారంటీ కార్డ్ ఇచ్చినాడు. కానీ, ఆ టీవీ నేను కొని ఇంటికి తెచ్చిన 2 నెలలకే పని చేయడం లేదు. వెంటనే షాపు యజమాని దగ్గరకు వెళ్లాను. ఇది మైనర్ ప్రాబ్లం అని చెప్పి రిపేరు చేసి ఇచ్చాడు. అయినా అది వారం రోజులు కూడా నడవలేదు. మళ్లీ అదే షాపుకు తీసుకెళ్లాను. మరల రిపేరు చేసి ఇచ్చాడు. అయినా ఒక నెలకూడా నడవలేదు. దీని మీద నేను బజాజ్ ఫైనాన్స్ వారికి లెటర్ రాశాను. దీని పై వారి నుండి ఎలాంటి స్పందన లేదు. షాపు వాడు ఇది తీసుకొని వేరేది ఇవ్వమంటే ఇవ్వడం లేదు. నేను ఫైనాన్స్ నెల వాయిదాలు ఆపేశాను. ఈ విషయంలో నన్ను ఏమి చెయ్యమంటారు. న్యాయపరిష్కారం చెప్పండి.

– కృపాకర్‌రెడ్డి,నల్గొండజిల్లా

మీరు తీసుకొన్న అప్పు వాయిదాలకు దీనికి సంబంధం లేదు. ఎందుకనగా ప్రతి ఫైనాన్షియర్ మీ దగ్గర ఒక లెటర్ తీసుకొంటాడు. అది ఎలాంటిది అనగా నేను తీసుకొన్న వస్తువు మంచి కండీషన్‌లో ఉన్నది కావున దానిపై ఫైనాన్స్ ఇవ్వగలరు అని. అంటే మీరు తీసుకొన్న వస్తువు మంచిదని నాడే మీరు ఒప్పుకున్నట్లు. కావున ఫైనాన్స్‌కు, మీరు కొన్న వస్తువుకు ఎలాంటి సంబంధం లేదు మీరు నెలసరి వాయిదాలు తప్పక కట్టవలెను. కావును మీకు డీలర్‌కు, మీకు కంపెనీ తయారు చేసిన యజమానికీ సంబంధం. కావున ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా నీదగ్గర వున్న రశీదు మరియు రిపేరు చేసిన రశీదులు కలిపి మీకు అమ్మిన డీలర్‌పై జిల్లా వినియోగఫోరంలో కేసు వెస్తూ... తయారు చేసిన కంపెనీ యజమానిని కూడా పార్టీ చేసి విలువైన వస్తువు ఇవ్వకుండా నాసిరకం వస్తువులు అమ్మినందుకు, తయారు చేసినందుకు కేసు వేయగలరు. దానియొక్క విలువతో పాటు నష్టపరిహారం, కోర్టు ఖర్చులతో సహ మీకు న్యాయం జరుగును.

లక్కీనంబర్

మీకు అన్నీ ఘన విజయాలే

బీ.టెక్ పూర్తి చేసి 3 ఏళ్లు అయినప్పటికీ ఇప్పటికీ ఉద్యోగం రాలేదు. నన్ను అంతా MALLI, PANDU అనే నిక్ నేమ్‌లతో పిలుస్తారు. సంఖ్యాశాస్త్రం ప్రకారం నా పేరులో ఏదైనా మార్పు చేసుకోవాలా? దయచేసి చెప్పండి.

– పాత పల్లి మల్లేశ్వరరావు

MALLI, PANDU అనే పేర్లలో వేరీ వేరీ బ్యాడ్ నెంబర్లు ఉన్నాయి. అర్జెంటుగా మీరు ఆ నిక్‌నేమ్‌లతో పిలిపించుకోవడం ఆపేయండి. ఇక మీ పేరు MALLESHWAR RAO లో స్వల్ప మార్పుతో MALLESHWAR RAW అని వాడితే మంచి ఫలితాలు వస్తాయి. పై విధంగా మార్పు చేసుకున్న పేరును రోజుకు 37 సార్లు, 37 రోజులపాటు వ్రాయండి. ఇలా మొత్తం అయిదు కోర్సులు పూర్తిచేయండి. P. P. MALLESHWAR RAW అని కూడా వాడుకోవచ్చు.

అదృష్ట సంఖ్యలు: 1, 2, 3
అదృష్ట తేదీలు: 1, 2, 3, 10, 11, 12, 19, 20, 21, 28, 29, 30
అదృష్ట రంగులు: పసుపు, గోధుమ, నీలం రంగులు
అదృష్ట రత్నం: కనకపుష్యరాగం (ఎల్లో సఫైర్) రెండు క్యారెట్లకు పైగా ఉన్న రత్నాన్ని కుడి చేతి చూపుడు వేలికి బంగారంలో ధరించాలి.
కలిసిరాని తేదీలు: 6, 15, 24
పడని రంగు: ఆకుపచ్చ

★★★

నా పేరు KATHULA VENKATESH ఫారిన్ వెళ్లాను. సరిపడక తిరిగి వచ్చేశాను. ఏ పని చేసినా వ్యతిరేక ఫలితాలొస్తున్నవి. నా పుట్టినతేది 23 నవంబర్ 1986. నన్ను ఇంకా VENKY, VENKAT అని కూడా పిలుస్తారు.

– కత్తుల వెంకటేశ్, మధురై


VENKY, VENKAT అనే పేర్లలో బ్యాడ్ లక్ నెంబర్లు ఉన్నాయి. కనుక అలా పిలిపించుకోవద్దు. ఇక మీ పేరు VENKATESH లో 'బలిపశువు' నెంబర్ కలదు. కనుక మీకు అన్నీ వ్యతిరేక ఫలితాలు వస్తున్నాయి. అంతేకాకుండా పేరు మొత్తంలో 16 అక్షరాలున్నాయి. ఈ సంఖ్య చాలా ప్రమాదకరం. దీని వల్ల అనేక సమస్యలు వస్తాయి. కావున మీ పేరును VENKKATESH అని మార్చుకుని రోజుకు 38 సార్లు, 38 రోజులపాటు వ్రాయండి. ఇలా మొత్తం అయిదు కోర్సులు పూర్తిచేయండి. ఇక మీకు అన్నీ ఘన విజయాలే.

అదృష్ట సంఖ్యలు: 1, 2, 8
అదృష్ట తేదీలు: 1, 2, 8, 10, 11, 17, 19, 20, 26, 28, 29
అదృష్ట రత్నం: చంద్రకాంతమణి (మూన్ స్టోన్) 5 క్యారెట్లకు పైగా ఉన్న రత్నాన్ని కుడి చేతి చూపుడు వేలికి బంగారం లేదా వెండిలో ధరించాలి.

> మీ పేరు VENKATESH లో 'బలిపశువు' నెంబర్ కలదు. కనుక మీకు అన్నీ వ్యతిరేక ఫలితాలు వస్తున్నాయి. అంతేకాకుండా పేరు మొత్తంలో 16 అక్షరాలున్నాయి. ఈ సంఖ్య చాలా ప్రమాదకరం. దీని వల్ల అనేక సమస్యలు వస్తాయి.

★★★

మేముంటున్న అపార్ట్‌మెంట్ పేరు KAVITHA RESIDENCY ఈ అపార్ట్‌మెంట్‌లోని గోడలు నానిపోయాయి. నీటి సదుపాయం బాగుండదు. మెయింటెనెన్స్ వాళ్లు రిపేర్ వర్క్స్ సరిగా చేయరు. ఈ అపార్ట్‌మెంట్‌లోని కుటుంబాలు ఎవరూ సంతోషంగా ఉండరు. కారణం తెలియజేయగలరు.



– ...., విజయవాడ

KAVITHA RESIDENCY అనే పేరులో 16 అక్షరాలున్నాయి. అందువలన ఆ అపార్ట్‌మెంట్‌లో ఉన్నవారందరికీ వ్యతిరేక ఫలితాలు వస్తున్నాయి. మీ అపార్ట్‌మెంట్ పేరునను అర్జెంటుగా KAVITHAU RESIDENCE అని మార్చుకోండి. అన్ని పరిస్థితులు అనుకూలించి మరమ్మత్తులు పూర్తయి అందరూ హాయిగా జీవిస్తారు.

★★★

నా పేరు K. JANGAIAH చాలా సమస్యలతో బాధపడుతున్నాను. విమోచనమార్గం తెలియజేయండి. పుట్టినరోజు తెలియదు.

– కె. జంగయ్య, సికింద్రాబాద్

మీ పేరులో రివర్స్ నెంబర్ ఉన్నది. అందువల్ల అన్నీ వ్యతిరేక ఫలితాలు ఎదుర్కోవాల్సివస్తున్నది. కావున JANGAIAH లోని 'A' ని తొలగించి మీ పేరును JANGIAH గా మార్చుకోండి. అన్నీ సక్రమంగా జరుగుతాయి. మార్పు చేసుకున్న మీ పేరును రోజుకు 32 సార్లు, 32 రోజులపాటు వ్రాయండి. ఇలా మొత్తం అయిదు కోర్సులు పూర్తిచేయండి. ఇనిషియల్ వాడొద్దు.

అదృష్ట సంఖ్యలు: 5, 7, 8
అదృష్ట తేదీలు: 5, 7, 8, 14, 16, 17, 23, 25, 26
అదృష్ట రంగులు: పసుపు, సిమెంట్, నలుపు రంగులు
అదృష్ట రత్నం: వైఢూర్యం (క్యాట్స్ ఐ) 3 క్యారెట్లకు పైగా ఉన్న రత్నాన్ని కుడి చేతి ఉంగరం వేలికి బంగారం ధరించాలి.

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

బుల్లితెర భామలు



ఇద్దరికిద్దరూ బుల్లితెర అందాల భామలు. అయితే బుల్లితెరపై సంప్రదాయబద్ధంగా కనిపించి అలరించారు. వెండితెరపై అలా చేస్తే లాభం లేదనుకున్నారో ఏమో ఒక్కసారిగా రెచ్చిపోతున్నారు. అందాల ఆరబోతలకు సిద్ధం అయిపోతున్నారు. ఇంతకీ ఆ బుల్లితెర బ్యూటీలు ఎవరో కాదు...జాదూగాడు చిత్రంతో తెలుగులో తెరంగేట్రం చేసిన సోనారికా, ఉయ్యాల జంపాల చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన అవికా గౌర్. తమ అందాలతో కుర్రకారును లూటీ చేస్తున్న ఈ బుల్లితెర బ్యూటీల గురించి ఈ వారం తెలుసుకుందామా...

'దేవోన్ కా దేవ్ మహదేవ్' సీరియల్‌లో పార్వతి పాత్రలో నటించింది సోనారికా. ఇటీవల బికినీ డ్రెస్సులతో నెట్‌లో హల్‌చల్ చేసేస్తోంది. కురచ దుస్తుల్లో కుర్రకారు హార్ట్ బీట్ పెంచేసింది ఈ బ్యూటీ. అయితే తెలుగులో తొలి చిత్రం అయిన జాదూగాడు మూవీలో నాగశౌర్యకు హీరోయిన్‌గా సినీరంగ ప్రవేశం చేసినప్పటి నుంచి సోనారికా రూట్ మార్చేసింది.. కనీసం ట్యాలెంట్ అనే రెండోవైపు చూపించేందుకు పెద్దగా ట్రై చేయడం లేదనే విమర్శలు ఉన్నా.. అవకాశాలు మాత్రం బాగానే వస్తున్నాయి. దీనికి కారణం అమ్మడి అందాల ఆరబోతే. స్పీడున్నోడు చిత్రంలో బెల్లంకొండ శ్రీనివాస్ పక్కన కూడా ఇదే రూట్ ఫాలో అయింది. రీసెంట్‌గా విడుదలైన ఈడో రకం ఆడో రకం మూవీలో మంచు విష్ణుకు జంటగా నటించింది సోనారిక భదోరియా. ఈడో రకం ఆడో రకంలో సినిమాలో .. సోనారిక విశ్వరూపం చూపించింది అని చెప్పాలి. మూవీ మొత్తం మీద అమ్మడు కనిపించే ప్రతి సీన్‌లో క్లీవేజ్ షో కంపల్సరీ. ఆఖరికి దేవుడికి దండం పెట్టుకునే సీన్‌లో కూడా ఎద అందాలను ఒలకబోస్తూనే ఉంది. మరి ఫ్యాషన్ అనుకుందో.. వచ్చిన అవకాశాన్ని అందుకోవాలి అనుకుందో కానీ.. విచ్చలవిడిగా క్లీవేజ్ షో చేసేసింది. అందాల ఆరబోత ఓకే కానీ.. మరీ ఇంత ఎక్కువగా చూపించేస్తే.. తర్వాత చూపించడానికి ఇంకేముంటుంది అనే క్వశ్చన్ రెయిజ్ అవుతోంది.కొంచెం చూసుకో సోనారికా అంటూ ప్రేక్షకులు ట్వీట్స్ చేశారు కూడా. అయితే సోనారికా భదోరియాకు తానేం తక్కువ కాదంటోంది హిందీ టీవీ నటి నేహా మర్దా. 'దేవోన్ కా దేవ్ మహదేవ్' సీరియల్‌లో పార్వతి పాత్రలో నటించిన సోనారికా గతంలో కురచ దుస్తుల్లో కుర్రకారు హార్ట్ బీట్ పెంచగా.. ఇప్పుడు 'బాలికా వధు' ఫేం నేహా కూడా అదేపని చేసింది. బికినీలో కనిపించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. సమ్మర్ హాలిడేస్ ఎంజాయ్ చేసేందుకు థాయలాండ్ వెళ్లిన అమ్మడు అక్కడి బీచుల్లో సేదతీరింది. సముద్రతీరంలో సెలవులను సరదాగా గడిపింది. ఈ సందర్భంగా తీసుకున్న ఫొటోలను తన ఇన్ స్టాగ్రాఫ్ పేజీలో పోస్టు చేసింది. ఒడ్డున నిలబడి నీలాకాశం, సముద్రంను చూడడం అద్భుతంగా ఉందని, ఈ దృశ్యం తనకెంతో నచ్చిందని కూడా రాసింది. అయితే నేహా ఫొటోలు అభిమానులకు కనువిందు చేస్తున్నాయి. సోనారికా బికినీ ఫొటోలపై సోషల్ మీడియాలో దుమారం రేగినా పట్టించుకోకుండా నేహా తన ఫొటోలు పోస్ట్ చేయడం గమనార్హం. పవిత్రమైన పార్వతిదేవి పాత్రలో నటించి బికినీ ఫొటోలా? అంటూ సోనారికాపై నెటిజన్లు కారాలు-మిరియాలు నూరారు.

టీవీ సీరియల్స్‌తో ప్రస్థానం: సోనారికా భదోరియా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆమె సంప్రదాయ లుక్‌కు బుల్లితెరపై మంచి మార్కులే పడ్డాయి. మంచు విష్ణుతో వరుసగా రెండు సినిమాలు చేసిన సోనా రికా టీవీ సీరియల్స్‌తో కెరీర్ మొదలుపెట్టింది. అమ్మడు నటించిన మొదటి సీరియల్ 'తుమ్ దేనా సాథ్ మేరా' క్లిక్ కాకపోయినా.. సోనారిక అందానికి మాత్రం మంచి మార్కులే పడ్డాయి.

టీవీ సీరియల్స్‌తో ప్రస్థానం: సోనారికా భదోరియా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆమె సంప్రదాయ లుక్‌కు బుల్లితెరపై మంచి మార్కులే పడ్డాయి. మంచు విష్ణుతో వరుసగా రెండు సినిమాలు చేసిన సోనారికా టీవీ సీరియల్స్‌తో కెరీర్ మొదలుపెట్టింది. అమ్మడు నటించిన మొదటి సీరియల్ 'తుమ్ దేనా సాథ్ మేరా' క్లిక్ కాకపోయినా.. సోనారిక అందానికి మాత్రం మంచి మార్కులే పడ్డాయి. ఆపై 'దేవోం కీ దేవ్.. మహాదేవ్' సీరియల్‌లో పార్వతీ దేవిగా నటించే ఆఫర్ వచ్చింది. ఈ రోల్‌తో పాటు సీరియల్ బాగా క్లిక్ అవడంతో.. సోనారిక సెటిల్ అయిపోయింది.

పబ్లిసిటీ కోసం పాకులాట: సంప్రదాయ లుక్‌తో అందరినీ ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ.. రియల్ లైఫ్‌లో మాత్రం బాగా హాట్‌గా కనిపించేందుకే ఆసక్తి చూపుతోంది. మహాదేవ్ సీరియల్‌లో పట్టుచీర – కట్టుబొట్టుతో కనిపించిన ఈ భామ ప్రస్తుతం వెకేషన్‌లో బీచ్‌ల చుట్టూ తిరుగుతోంది. తన ఒంపు సొంపులను ఫోటోల్ని తీయించుకుని.. వాటిని ఎంచక్కా ఆన్‌లైన్‌లో పెట్టేస్తుంది. అమ్మడి అందాలకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తుంది.
కొత్తగా వచ్చిన హీరోయిన్లు ఇండస్ట్రీలో పాతుకుపోవడానికి ఉన్నది ఒకటే రూటు. ట్యాలెంట్ ఎంత ఉన్న కూడా.. అందాలు చూపిస్తానే.. డిమాండ్ ఉంటుంది. ఈ విషయాన్ని కొత్తగా ఎంట్రీ ఇచ్చే సుందరాగులు బాగానే వంట బట్టించుకుంటున్నారు. అందుకే అవకాశం రాగానే విచ్చలవిడిగా వయ్యారాలు ఒలకబోసేస్తున్నారు.

రూటు మార్చిన అవికాగౌర్: బుల్లితెరపై చిన్నారి పెళ్ళి కూతురిగా నటించి.. ఆపై హీరోయిన్‌గా ఎదిగిన అవికా గోర్ ప్రస్తుతం రూటు మార్చింది. ఉయ్యాలా జంపాలా సిని మాతో హీరోయిన్‌గా తెరంగేట్రం చేసిన అవికా గోర్ ఆ తర్వాత ఉయ్యాల జంపాల చిత్రంలో నటించిన రాజ్ తరు ణ్‌తో మరో చిత్రం సినిమా చూపిస్త మావలో నటించి.. హిట్ కొట్టింది. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌లో అవికా చాలా సాంప్రదాయంగా కనిపించేది..అదే ట్రెండ్ సిని మాల్లో కూడా కొనసాగించింది. అవికా నటించిన లక్ష్మీరావే మా ఇంటికి, తను నేను వంటి సినిమాల్లోనూ సంప్రదాయ దుస్తులతో ఆకట్టుకున్న అవికా గోర్ ప్రస్తుతం రూటు మార్చింది. ఇందుకు చేతిలో సినిమాలు లేకపోవడమే కార ణమని సినీ పండితులు అంటున్నారు. కెరీర్ పరంగా వెనక బడకూడదనే ఉద్దేశంతో అవికా గోర్ గ్లామర్ రోల్స్ పోషించేందుకు సై అంటోంది.

చిట్టిపొట్టి డ్రెస్సులకు సై: ఇప్పటికే యంగ్ హీరోయిన్లు విపరీతమైన గ్లామర్ ప్రదర్శనతో కుర్రకారును ఆకట్టుకుం టున్న నేపథ్యంలో.. అవికా కూడా అదే రూట్‌లో పయనిం చాలని భావిస్తోంది. అందుకే చిట్టి చిట్టి డ్రెస్‌లకు ఓకే అం టోంది. ఒళ్ళు తగ్గించింది. ఇంకా జుట్టు కూడా కట్ చేసింది. తద్వారా మంచి అవకాశాలు వస్తాయని అవికా భావిస్తోంది. మరి అవికాను దర్శకనిర్మాతలు ఎలా రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాలి. బుల్లితెరపై చిన్నారి పెళ్లికూ తురుగా నటించిన బాలనటి తెలుగులో 'ఉయ్యాల జంపాల' సినిమా ద్వారా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ఆపై లక్ష్మీ రావే మా ఇంటికి, సినిమా చూపిస్తా మావ, తను నేను వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది. తెలుగులో భారీ అవకాశాలు వస్తున్న ఈ తరుణంలో త్రిష లేదా నయనతార సినిమాలో నటించిన జీవీతో అవికా కోర్ కోలీవుడ్

ఈ సినిమా ఈ ఏడాది ఆస్కార్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించను న్నారు. ఇక తాజాగా తమిళంలో జీవీ ప్రకాశ్ హీరోగా రాజేష్ రూపొందిస్తున్న చిత్రంలో నటించే ఛాన్సును సొంతం చేసుకుంది. ఈ సినిమాలో ఒక కథా నాయికగా నిక్కీ గల్రాని ఎంపిక కాగా, మరో హీరోయిన్‌గా అవికాను తీసుకు న్నట్లు తెలుస్తోంది.

అరంగేట్రం చేయనుంది. యంగ్ హీరోల సరసన కథానాయికగా ముందుగా అవికా గోర్ పేరునే పరిశీలిస్తున్న నేపథ్యంలో అవికా, తమిళం, కన్నడ సినిమాలపై దృష్టి పెట్టింది. ఈ రెండు భాషలలోను అవికా గోర్ చేసే ప్రయత్నాలు సక్సెస్ అయ్యాయి.


ఇప్పటికే కన్నడ, హిందీల్లో 'కేరాఫ్ ఫుట్ పాత్' అనే సినిమాలో ఆమె ఛాన్స్ కొట్టేసింది. ఈ సినిమా ఈ ఏడాది ఆస్కార్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించను న్నారు. ఇక తాజాగా తమిళంలో జీవీ ప్రకాశ్ హీరోగా రాజేష్ రూపొందిస్తున్న చిత్రంలో నటించే ఛాన్సును సొంతం చేసుకుంది. ఈ సినిమాలో ఒక కథా నాయికగా నిక్కీ గల్రాని ఎంపిక కాగా, మరో హీరోయిన్‌గా అవికాను తీసుకు న్నట్లు తెలుస్తోంది. జీవితో అవికాగోర్ మ్యాచ్ సెట్టయితే ఇక కోలీవుడ్ లోనూ అమ్మడికి అవకాశాలు వెల్లువల్లా వస్తాయని సినీ పండితులు అంటున్నారు. ఈ సినిమా హిట్టయితే ఇక అవికాకు పండగే.



మేరా ఇస్రో మహాన్ హై



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఒకప్పుడు చిన్నగా ప్రారంభమైన నేడు దేశ వ్యాప్తంగా 13 కేంద్రాలలో ఇస్రో అడుగుపెట్టింది. సాధారణ అంతరిక్ష పరిశోధనా పరిజ్ఞానంతో పురుడు పోసుకున్న ఇండియన్ ఇస్రో నేడు ప్రపంచ దేశాలకే తలమానికంగా నిలిచింది. ఇస్రో ఒడిలో ఎన్నో విజయాలు పొదిగాయి. భారత్ సాంకేతికంగా అభివృద్ధి కావాలనే ఉద్దేశ్యంతో ఎర్పడిన ఇస్రో ఇప్పుడు విదేశాల శాటిలైట్లను ప్రయోగించి డబ్బును సంపాదిస్తోంది. స్వదేశీ జిపిఎస్ పరిజ్ఞానం...అలాగే దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చెందిన మొదటి పునర్వినియోగ రాకెట్ వంటి ఎన్నో ప్రయోగాలు విజయవంతమయ్యాయి. అమెరికాకు చెందిన శాటిలైట్లను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది ఇండియన్ ఇస్రో. ప్రపంచ వ్యాప్తంగా ఇంతటి ఘన కీర్తిని సంపాదించిన ఇండియన్ ఇస్రో గురించి ప్రతి భారతీయుడు తెలుసుకోవాల్సిన అతి ముఖ్యమైన నిజాలు.....





ప్రపంచ దేశాల మన్ననలు పొందుతున్న ఇండియన్ ఇస్రో సరిగ్గా 1969 ఏడాదిలో గణతంత్ర దినోత్సవం జరువుకున్న రోజున ప్రాణం పోసుకుంది. దీనికి ఇస్రో పితామహుడు విక్రమ్ సారాభాయి జీవం పోశాడు. భారత దేశపు మొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగం- ఎస్ఎల్వి-3 ఇండియన్ ఇస్రో ఏర్పడిన తరువాతా చిరస్మరణీయులు దివంగత అబ్దుల్ కలామ్ గారి ఆధ్వర్యంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఎస్ఎల్వి-3 అనే ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఇస్రో ఖర్చు గడిచిన 40 సంవత్సరాలలో ఇండియన్ ఇస్రో పెట్టిన ఖర్చు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ఒక ఏడాదిలో పెట్టిన ఖర్చులో సగానికి సమానం. ఇండియన్ ఇస్రో బడ్జెట్ భారత దేశపు ప్రభుత్వం యొక్క వ్యయంలో ఇస్రో బడ్జెట్ 0.34 శాతం ఉంది. స్థూల జాతీయోత్పత్తి(జిడిపి) లో దీని వాటా 0.08 శాతముగా ఉంది.

భువన్ భువన్‌ను ఇండియన్ అభివృద్ధి చేస్తోంది. ఇది వెబ్ ఆధారిత 3డీ శాటిలైట్ పరికరం. ఇన్ కార్నియేషన్ ను గూగుల్ ఎర్త్ లో ఇండియాను చూపించడానికి సహాయపడుతుంది. దేశ వ్యాప్తంగా 13 కేంద్రాలలో ఇండియన్ ఇస్రోకి దేశ వ్యాప్తంగా మొత్తం 13 ప్రాంతాలలో వివిధ రకాల పేర్లతో 13 ఇస్రో సెంటర్లు ఉన్నాయి.

తక్కువ ఖర్చుతో శాటిలైట్స్:

సంపాదనలో కీలకంగా మారిన ఇస్రో ఇండియన్ ఇస్రో కేవలం దేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా, తక్కువ ఖర్చుతో శాటిలైట్లను ప్రయోగించడం మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలు తమ శాటిలైట్లను ఇస్రో రాకెట్లతో కక్ష్యలోకి ప్రయోగించ డం శాటిలైట్ డాటా ఇండియన్ ఇస్రోలో ఉన్న ఉపగ్రహాల యొక్క సాంకేతికతను కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించింది.

> శాస్త్రవేత్తల బృందం ఇండియన్ ఇస్రో ఆర్బిటల్ వెహికల్‌ను అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా బెంగళూరులోని ఇస్రో సెంటర్లో వ్యోమగాములకు శిక్షణ ఇస్తున్నారు.
> **ఆంట్రిక్స్‌తో ఇస్రో ఒప్పందం :** వాణిజ్యపరంగా అంతరిక్ష ఉత్పత్తుల కోసం ఇండియన్ ఇస్రో ఆంట్రిక్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. కన్సల్టెన్సీ మరియు సాంకేతిక పరిజ్ఞానం బదిలో కోసం ఇస్రో దీనిని అభివృద్ధి చేసుకుంది. ఆంట్రిక్స్ బోర్డ్ డైరక్టర్లు ఇండియన్ ఇస్రో నెలకొల్పిన ఆంట్రిక్స్ బోర్డులో ఇద్దరు భారతీయ పారిశ్రామిక వేత్తలు బోర్డు సభ్యులుగా ఉన్నారు.అందులో రతన్ టాటా మరియు జంషెడ్ గోద్రేజ్.
> కిమీకు రూ. 12 ధరతో అంతరిక్షంలోకి ఇస్రో ప్రయోగించిన మార్స్ మిషన్ అత్యంత చౌకైనది. దీని మొత్తానికి అయిన ఖర్చు కేవలం 450 కోట్లు రుపాయలు మాత్రమే. అంటే కిలోమీటర్‌కు 12 రుపాయలు అన్నమాట.

శాస్త్రవేత్తల బృందం ఇండియన్ ఇస్రో ఆర్బిటల్ వెహికల్‌ను అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా బెంగళూరులోని ఇస్రో సెంటర్లో వ్యోమగాములకు శిక్షణ ఇస్తున్నారు.

ఆంట్రిక్స్‌తో ఇస్రో ఒప్పందం : వాణిజ్యపరంగా అంతరిక్ష ఉత్పత్తుల కోసం ఇండియన్ ఇస్రో ఆంట్రిక్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. కన్సల్టెన్సీ మరియు సాంకేతిక పరిజ్ఞానం బదిలో కోసం ఇస్రో దీనిని అభివృద్ధి చేసుకుంది. ఆంట్రిక్స్ బోర్డ్ డైరక్టర్లు ఇండియన్ ఇస్రో నెలకొల్పిన ఆంట్రిక్స్ బోర్డులో ఇద్దరు భారతీయ పారిశ్రామిక వేత్తలు బోర్డు సభ్యులుగా ఉన్నారు.అందులో రతన్ టాటా మరియు జంషెడ్ గోద్రేజ్.

కిమీకు రూ. 12 ధరతో అంతరిక్షంలోకి ఇస్రో ప్రయోగించిన మార్స్ మిషన్ అత్యంత చౌకైనది. దీని మొత్తానికి అయిన ఖర్చు కేవలం 450 కోట్లు రుపాయలు మాత్రమే. అంటే కిలోమీటర్‌కు 12 రుపాయలు అన్నమాట.

మొదటి ప్రయత్నమే విజయం: మార్స్ మీదకు మొదటి ప్రత్నంలోనే విజయవం తంగా అడుగుపెట్టిన దేశాల జాబితాలో మొదటి స్థానంలో నిలిచింది. ఎక్కువ మంది బ్యాచిలర్స్ ఇండియాలో వివిధ రంగాల్లో ఉన్న శాస్త్రవేత్తలతో పోల్చితే ఇండియన్ ఇస్రోలో ఎక్కువ మంది బ్యాచిలర్ (పెళ్లికాని) శాస్త్రవేత్తలు ఉన్నారు. కొనడం తెలియదు, తయారు చేసుకోవడమే తెలుసు ఇస్రోకి...తమ అన్ని ప్రయోగాలకు కావాల్సిన ఉత్పత్తులను మరియు సాంకేతక పరిజ్ఞానాలను అస్సలు కొనదు. అన్నింటినీ తమ సమక్షంలోనే తయారు చేసుకుంటుంది.

స్వతహాగా శాటిలైట్లను తయారుచేసుకుంటుంది ప్రపంచ వ్యాప్తంగా సిక్స్ స్పేస్ ఏజెన్సీల సమక్షంలో శాటిలైట్లను తయారుచేసుకుని వాటిని అంతరిక్షంలో పంపే దేశాల సరసన చేరి మొదటి స్థానంలో నిలిచింది. విజయవంతంగా 23 పిఎస్ఎల్వి రాకెట్లు నింగిలోకి ఇస్రో వరుసగా 23 పిఎస్ఎల్వీ రాకెట్లను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఇతర దేశాల శాటిలైట్లు కూడా ఇస్రో నేటి వరకు 65 శాటిలైట్లను నింగిలోకి ప్రయోగించింది.







ఇవి కాక సుమారుగా 29 విదేశీ శాటిలైట్లను కక్ష్యలోకి విజయవంతంగా ప్రయోగించింది. ప్రారంభంలో ఇండియన్ ఇస్రో 1981లో ఆపిల్ శాటిలైట్‌ను లాంచ్ చేయడానికి ఎడ్ల బండి మీద తరలించారు.

అంతరిక్ష పరిశోధనా రంగంలో ఇస్రో సాధించిన విజయాలు ఎన్నో. విదేశీ ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి పంపడంలో ఇస్రో ఘన విజయాలను సాధించింది. ఇప్పుడు మరో విజయం సాధించింది. వరుసగా ఏడవ ఉపగ్రహం విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల ఆనందానికి అవధులు లేవు. వారి కృషి, అకుంఠిత దీక్ష ఫలితంగానే ఈ సరికొత్త ఘనవిజయాన్ని ఇస్రో సాధించగలిగింది. ఇస్రో శాస్త్ర వేత్తలను ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీలతో సహా యావత్ జాతి అభినందించింది. ఇస్రో తాజాగా ప్రయోగించిన ఇండియన్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఉపగ్రహాలు పదేళ్ళ పాటు సేవలందిస్తాయి. భూమి మీద ఏ వస్తువు ఎక్కడుందో గుర్తించేందుకు నావిగేషన్ వ్యవస్థ మీద ఆధారపడుతున్నాం. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించిన నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్వి-33) నౌక ఇరవై నిమిషాల్లోనే కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఇంతవరకూ నావిగేషన్ వ్యవస్థ కోసం మన దేశం అమెరికాపై ఆధారపడుతూ వచ్చింది.

సొంతంగా నావిగేషన్:

అమెరికన్ జీపీఎస్ వ్యవస్థ మీద ఎల్లకాలం ఆధారపడితే ప్రమాదమని శాస్త్రవేత్తలు హెచ్చరించడంతో సొంతంగా నావిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవల్సిన అవసరాన్ని పదేళ్ళ క్రితమే గుర్తించింది. పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో నాలుగు వేల కోట్ల రూపాయిల వ్యయంతో ఇస్రో రూపొందించింది. పౌర, సైనిక అవసరాల కోసం మన దేశం ఇప్పటివరకూ అమెరికాకి చెందిన గ్లోబల్ పొజిషినింగ్ సిస్టమ్ (జీపీఎస్)పై ఆధారపడేది. మారుతున్న పరిస్థితులను బట్టి ప్రతిదేశానికీ సొంతంగా నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సొంత నావిగేషన్ వ్యవస్థ కోసం ఇస్రో వరుసగా నిర్వహించిన ఏడు ఉపగ్రహాలు విజయవం తం కావడంతో మన సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కానుంది.ఇప్పుడు కొత్తగా ప్రయోగించిన నేవిగేషన్ శాటిలైట్‌కి నావిక్ అని ప్రధానమంత్రి మోడీ నామకరణం చేశారు. ఇంతవరకూ అమె రికా, రష్యాలు ప్రపంచ వ్యాప్తంగా పని చేసే నేవిగేషన్ వ్యవస్థలనుకలిగి ఉన్నాయి. చైనా,జపాన్‌లు ప్రాంతీయ వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాయి. ఆ జాబితాలో మన దేశం కూడా చేరింది.

> పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో భారత్ తిరుగులేని శక్తి, ఐఆర్ఎన్ఎస్ వ్యవస్థల్లో అదిరిపోయే ట్రాక్ రికార్డ్... వీటితో పోల్చినప్పుడు నావిగేషన్ మిషన్ పరిపూర్ణంకావడం కోసం చేసిన పీఎస్ఎల్వీ సీ-33 విజయవంతమవడం పెద్ద గొప్ప విషయమేం కాదు. కానీ జీపీఎస్ వ్యవస్థల నిర్మాణంలో చేపట్టిన తుది ప్రయోగం ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి ప్రయోగం మైలురాయి. అనుకున్నట్టే జీపీఎస్ క్లబ్‌లో భారత్ చేరిపోయింది. ఈ వ్యవస్థలు ఉన్న అయిదో దేశం మనదే... నావిక్ అంటే నేవిగేషన్ విత్ ఇండియన్ కన్సల్టేషన్ అని. ఇది అంతరిక్ష విజయాల్లో అద్భుతమే. భారత్ లో జీపిఎస్ లో కొత్త విప్లవం మొదలుకానుంది.

ప్రతికూల వాతావరణంలోనూ పనిచేస్తాయి:

నావిక్ సేవలు భారత భూభాగంతో పాటు 1500 కిలోమీటర్ల పరిధిలో సేవలందించ నుంది. అందుకే సార్క్ దేశాలన్నింటికీ దీని సేవలను అందించేందుకు మన ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ నేవిగేషన్ పరికరాలు చీకట్లలోనూ, ప్రతికూల వాతావర ణంలోనూ, కొత్త ప్రదేశాల్లో కూడా దారి చూపిస్తాయి. అందుకే, దీనిని దిక్సూచి అని కూడా పిలుస్తున్నారు. స్వదేశంలో తయారైంది కనుక, ఇది దేశీయ దిక్సూచే. శాస్త్ర, సాంకేతిక రంగాలకుసంబంధించి పరిజ్ఞానాన్ని విదేశాల నుంచి అందిపుచ్చుకోవడం తప్పు కాదు, కానీ ప్రపంచీకరణ అమలులోకి వచ్చిన తరువాత గోప్యం అనేది దెబ్బ తింటుంది. ప్రపంచానికి పెను సవాల్‌గా తయారైన ఉగ్రవాదం సమస్యను ఎదుర్కో వడానికి వివిధ దేశాల మధ్య పరస్పరం సమాచారం మార్పిడి అవసరం ఎంతైనా ఉంది. దాని వల్ల ఎంత ఉపయోగం ఉందో, ప్రమాదం కూడా అంతే ఉంది. మన నావిగేషన్ వ్యవస్థ పరికరాల కదలికలపై విదేశీ సంస్థల నిఘా కూడా పెరుగుతుంది. ఉగ్రవాదుల వద్ద కూడా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుండటంతో మన రహస్యాలు ఉగ్రవాదుల చేతుల్లోకి పోయే ప్రమాదంకూడా ఉంది. ఇస్రో ఇంతవరకూ ప్రయోగించిన ఉపగ్రహాల్లో విద్యా సంబంధమైన ఎడ్యుశాట్ చాలా ఉపయోగకరంగా ఉంది.

> జీపీఎస్ వ్యవస్థల కోసం ఇప్పటివరకు మనం విదేశాలపై ఆధారపడ్డాం. చేతిలో ఉండే స్మార్ట్ ఫోన్ నుంచి కారుల్లో ఉండే డైరెక్షన్ బాక్స్ వరకు అన్నిటికీ మనకు తెలీకుండానే ఫీజులు చెల్లిస్తూ పోయాం. ఇప్పుడు ఆభారం తగ్గిపోనుంది. వాస్తవానికి ఆసియా దేశాల్లో మన జీపీఎస్ కు మరింత గిరాకీ పెరిగే అవకాశం ఉంది. వైమానిక, భూగర్భ అధ్యయనాల్లో నావిక్ ఆసియాకు దిక్సూచిగా మారనుంది.

ఉపగ్రహాల ఉపయోగం ఎంతో:

దేశంలోని యూనివర్శిటీలు, ఇతర ఉన్నత విద్యా సంస్థలు దీనిని ఎంతో ఉపయోగించుకుంటున్నాయి. అలాగే, భూగర్భంలోనూ, సముద్ర గర్భంలో ఉన్న సంపదను గుర్తించడానికి ఇస్రో పంపిన ఉపగ్రహాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. జీపీఎస్‌కి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించే నావిక్ ఉపగ్రహం యుద్ధ విమానాలనూ,నౌకలనూ సరైన దిశలో నడిపించేందుకు కూడా ఇది ఉపయోగపడుతుంది. జిపీఎస్ వ్యవస్థపై ట్రావెల్స్ సంస్థలు, ప్రైవేట్ మాక్సీకాబ్‌లు కూడా ఆధారపడుతున్నాయి. ఏ వాహనం ఎక్కడుందో తెలుసుకోవడానికి కూడా ఈ విధానం ఉపయోగపడుతోంది. మత్స్యకారులు పడవలను నడపడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. సాంకేతిక పరిజ్ఞానం రెండువైపులా పదునున్న కత్తి వంటిది. మానవ కల్యాణానికి అది ఉపయో గపడినట్టే, విధ్వంసానికి కూడా ఉపయోగ పడుతోంది. ఉగ్రవాదుల చేతుల్లోకి అణు అణ్వస్త్రాలు వెళ్తాయేమోనని ప్రభుత్వాలు భయపడుతున్నాయి కానీ, సాంకేతిక పరిజ్ఞానం సాయంతోనే వారు మరింత రెచ్చిపోతున్నాయి. అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) జిపిఎస్ పరికరాలపై నిఘా పెంచడంతో అక్కడి పౌర హక్కుల సంఘాలు తీవ్ర నిరసన తెలిపాయి. పౌరుల గోప్యతకు ఈ విధానం వల్ల హాని జరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. మానవీయ కోణం లోపించడం వల్లే శాస్త్రవిజ్ఞానాన్ని కూడా మనిషి దుర్వినియోగం చేస్తున్నాడు.

పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో భారత్ తిరుగులేని శక్తి, ఐఆర్ఎన్ఎస్ వ్యవస్థల్లో అదిరిపోయే ట్రాక్ రికార్డ్... వీటితో పోల్చినప్పుడు నావిగేషన్ మిషన్ పరిపూర్ణంకావడం కోసం చేసిన పీఎస్ఎల్వీ సీ-33 విజయవంతమవడం పెద్ద గొప్ప విషయమేం కాదు. కానీ జీపీఎస్ వ్యవస్థల నిర్మాణంలో చేపట్టిన తుది ప్రయోగం ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి ప్రయోగం మైలురాయి. అనుకున్నట్టే జీపీఎస్ క్లబ్‌లో భారత్ చేరిపోయింది. ఈ వ్యవస్థలు ఉన్న అయిదో దేశం మనదే... నావిక్ అంటే నేవిగేషన్ విత్ ఇండియన్ కన్సల్టేషన్ అని. ఇది అంతరిక్ష విజయాల్లో అద్భుతమే. భారత్ లో జీపిఎస్ లో కొత్త విప్లవం మొదలుకానుంది.

రోడ్డుపై తిరిగే వాహనాల నుంచి రైళ్లు, నౌకలు, విమానాల వరకు అన్నిటికీ నావిక్ దిశానిర్దేశం చేయనుంది. అదికూడా అతి తక్కువ ఖర్చుతో... అందుకే ఈ ప్రయోగం ఇస్రోకి ప్రధాన ఆర్థిక వనరుగా మారునుంది.

వింతలు- విడ్డూరాలు



అమెరికా ప్రభుత్వం టెర్రరిస్ట్ వాచ్ లిస్ట్ పేరిట తీవ్రవాదులుగా గుర్తించినవారి, తీవ్రవాద సంస్థలతో సంబంధాలున్న వారి పేర్లతో ఒక జాబితా తయారుచేస్తుంది. 2011 నాటికి ఈ జాబితాలో నాలుగు లక్షల పేర్లు ఉన్నాయి.



అమెరికన్లు ఏటా తినే పాప్‌కార్న్‌లను 103 అంతస్తులుగల ఎంపైర్‌స్టేట్ భవనంలో పోస్తే అది 18 సార్లు నిండుతుందని అంచనా!



అమెజాన్ అడవి విస్తీర్ణం సుమారు 100 కోట్ల ఎకరాలు!

అమేజాన్‌లో 200 ఉప నదులు కలుస్తాయి.



The Amazon River is in South America is the second longest river in the world

భూమ్మీదే అతి పెద్దదైన అమెజాన్ అడవిని ఒక దేశంగా



పరిగణిస్తే అది తొమ్మిదో అతి పెద్ద దేశమవుతుంది!



ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తిలో 33 శాతాన్ని, పెట్రోలులో 29 శాతాన్ని అమెరికా ఒక్కటే ఉపయోగించుకుంటోంది.

అమెరికన్లు సెకనుకి 50 కిలోల చాక్లెట్లు తినేస్తున్నారు!



జంతువుల ఆశ్రమం



ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాల్లో భవనాల నిర్మాణాల్లోనూ ఇతర పనుల్లోనూ గాడిదలతో బరువులు మోయించడం సర్వసాధారణం. వాటిలో ముసలివైపోయి, గాయపడిన గాడిదలు కూడా ఎన్నో ఉంటాయి. స్థానికంగా ఉండే జీన్(70), బాబ్ హారిసన్ (80)దంపతులు అలాంటి గాడిదలకు ఉచితంగా చికిత్స చేయాలనుకున్నారు. అందులో భాగంగానే గుర్‌గావ్‌లో గాయపడిన గాడిదలూ, గుర్రాలూ ఇతర జంతువుల కోసం జీవాశ్రమ్ పేరుతో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వీధుల్లో తిరిగే జంతువులకు ఇక్కడ ఆశ్రయం ఇవ్వడంతో పాటు గాయపడిన వాటికి చికిత్స చేస్తారు. అంతేకాదు, జీన్ తన దగ్గరున్న మారుతీవ్యాన్‌ను సంచార ఆసుపత్రిగా ఉపయోగిస్తూ ఆ చుట్టుపక్కల ఎవరు ఫోన్ చేసినా వెళ్లి వారి పశువులకూ, పెంపుడు జంతువులకూ ఉచితంగా చికిత్స చేస్తున్నారు. కేంద్రంలోని జంతువుల పోషణకూ, వాటి చికిత్సకూ అయ్యే ఖర్చులో చాలా వరకూ భరించేది జీన్, బాబ్ హారిసన్ దంపతులే. మిగిలింది విరాళాల ద్వారా సమకూరుస్తారు.



నీటి ప్రవాహం తక్కువున్నప్పుడు ఏంజెల్ జలపాతం నుంచి దూకే ధారలు నేలను తాకకుండానే ఆవిరైపోతాయి!

Angel Waterfalls

ఏడాదికి అమెరికాలో 85,000,000 టన్నుల కాగితాన్ని వాడి పడేస్తున్నారు.





అమెజాన్ నదిలో కొన్ని చోట్ల 295 అడుగుల లోతు ఉంటుంది!

In some places the depth of Amezan river is about 295 feet

Angel fish

సముద్ర దేవత- *Sea Goddess*



• ఈ చేప పేరు ఏంజెల్స్ ఫిష్. • పారదర్శకమైన శరీరం, రెండు రెక్కలతో చూడ్డానికి దేవకన్యలా ఉంటుంది కాబట్టి ఆ పేరు పెట్టారు. • ఆర్కిటిక్ సముద్రంలో ఉండే దీని తలపై కొమ్ములాంటి అమరిక ఉండడంతో చూడ్డానికి వింతగా కనిపిస్తుంది.

తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టిలస్

కథ

కడుపు కోతా- విధివ్రాతా..?

కొడుకు రామారావుని శివరావు భూమీ పుట్రా చూసేటువంటి గుమాస్తా పనిలో పెట్టించింది. దానితో తాత్కాలికంగా ఆమె కొంతలోకొంత ఉపశమనం పొందగలిగింది. రానురాను రామారావు కూడా అదుపాజ్ఞలు లేక దుర్వసనాలకు బానిసై చిత్తం వచ్చినట్లు నడుచుకోసాగాడు. గౌరమ్మ అతగాడి బాధ్యత మరింక మోయగల శక్తి లేక పెళ్ళిచేసి వేరు పెట్టి, నీ సంసారం నువ్వు చూసుకోమంది. కోతికి కొబ్బరి కాయ దొరికినట్లు రామారావు తల్లిని వదిలి పెళ్ళాం బెల్లంగా భావించి వేరే మకాం పెట్టుకున్నాడు.


గౌరమ్మ కూతురు పేరు లక్షి. తల్లీ కూతుళ్ళిద్దరూ వాళ్ళచుట్టం డాక్టర్ శివరావు ఇంట్లోనే అద్దెకుండేవాళ్ళ దగ్గర పాచి పనులు దగ్గర్నుంచి, నీళ్ళు తీసుకు రావడం వగైరా పనులన్నీ చేసి వాళ్ళిచ్చే తృణమో పణమో ఆనందంగా కాలక్షేపం చేస్తుంగారు. గౌరమ్మ కొడుకు పేరు రామారావు. వాడికి ఎంత ప్రయత్నించినా చదువాట్టే అబ్బలేదు. దానిలో తల్లి సలహాపై శివరావు ఇంట్లో ఆ పనీ ఈ పనీ కల్పించుకొని చేస్తూ ఉండడం మొదలెట్టాడు. గౌరమ్మ భర్త చనిపోయి ఐదేళ్ళయింది.

లక్షి వయస్సు పదహారు సంవత్సరాలు. రామారావుకి పన్నెండేళ్ళు.తల్లీ కూతుళ్ళిద్దరూ పని చేసిన చోట వాళ్ళిచ్చిన కూరలతో అన్నంతో పొట్ట పోసుకోవడం, లేని నాడు గంజి కాసుకొని తాగడం చేస్తూ వుంగారు. అదీ లేక పోతే పస్తులుండడం జరిగేది. అదే మేడమీద ఒక పక్క శివరావుతాలూకు సంసారం, దానికెదురుగా దామోదరం అనేబ్రాందీ షాపు ఓనరు, అతని ప్రక్కగా కృష్ణమూర్తి అనే మెడికల్ రిప్రజెంటేటివ్,మూడవ పోర్షన్‌లో శివరావు మేనకోడలు ఆమె భర్త స్కూలుటీచరు అద్దెకుండేవారు.అయితే ఆ రెండు పెద్ద పోర్షన్లకు ఎదురు మేడలో పేషంట్సుకని కట్టిన సింగిల్‌రూముల్లో దాదాపు ఎనిమిది మంది పెళ్ళైన, పెళ్ళికాని ,చిన్న ఉద్యోగులు సంసారాలు లేకుండా ఉండేవాళ్ళు. మూడు మేడల మేటికలయిక ఒక మేడగా అవతరించింది. పై విధంగానే క్రిందా కొన్ని సంసారాలు అద్దెకుండేవారు. పోతే ఆ రెండు పెద్ద పోర్షన్లకే ఎదురు మేడలో పేషంటకల క్లినిక్ కట్టిన సింగిల్‌రూములో దాదాపుగా ఎనిమిది మంది పెళ్ళైన, పెళ్ళికాని కుర్ర చిన్న ఉద్యోగులు సంసారాలు లేకుండా ఉండేవాళ్ళు. మూడు మేడల మేటి కలయిక ఒక మేడగా అవతరించింది. పై విధంగానే క్రిందా కొన్ని సంసారాలు అద్దెకుండేవి. దాన్ని చూపరులందరూ సంబరాల రాంబాబు బిల్డింగ్ అని కామెంట్ చేస్తుండేవారు. ఆ కొంపలో తెవారిందగ్గర్నుంచి పదిగంటలవరకూ, రాత్రి ఆరు గంటలనుంచి పది గంటల దాకా కోలాహలం ఎక్కువగా ఉంటుంది. మిగిలిన సమయాల్లో ఆట్టే రణగొణధ్వనులు వినపించవు. ఇదీ సూక్ష్మంగా ఆ ఇంటి కథ.

కష్టపడి పని చేయడం వలనో, తిండి విషయంలో క్రమం లేకనో లక్షి బాగా వయసుకు మించిన అంగసౌష్టవంతో పుష్టిగా కనిపించేది. మేడమీద సింగిల్ రూములో అఘోరిస్తున్న బ్రహ్మచారులు, పెళ్ళై పెళ్ళాల్ని వదిలేసిన వాళ్ళు లక్ష్మిని చూస్తున్నప్పుడల్లా లొట్టలేస్తూ గంగవెర్రులెత్తిన వాళ్ళలా చుట్టుకుపోతుండేవాళ్ళు, కేరింతలు కొడుతుండేవారు. ఆమెకు వినబడేల కొంటె మాటలు పేలడం, వంక పెట్టి ఆమె అందాల్ని వర్ణించడం లాంటి చిలిపి చేష్టలు చేసేవారు.

క్రింది పోర్షన్లో ఒక సారి రామకోటిగారి భార్య పుట్టింటికెలితే ఆయన ఊళ్ళో లేని వారం రోజులూ లక్ష్మి ఆ ఇంటికి కాపలా పడుకోవలపి వచ్చింది. బైట మంచం మీద లక్షి పగలంతా పని చేసి ఉండడం వల్ల రాత్రంతా ఆదమరచి పడుకునేది. మొదటి ఆట చూసొచ్చిన కుర్ర కుంకలు ఆమె ఒంటరిగా పడుకోవడం గమనించి ఆమెకు తెలియకుండా

పెళ్ళైన కొద్ది మాసాలకే నెల తప్పింది.నవమాసాలు నిండి
పోతుండగా ఆమెను భర్త అనుమానించి వచ్చి చూడ్డం
మానేశాడు. గౌరమ్మకు తేని దిగులు పగ్గుకుంది.పురుడొచ్చే
రోజులొచ్చి శివరావు సలహా మేరకు ఆసుపత్రిలో
జాయిన్‌చేశారు లక్ష్మిని. నొప్పులు ప్రారంభమయ్యాయి కానీ
సుఖప్రసవం జరక్కుండా ఆమె గంటలతరబడి బాధ పడాల్సి
వచ్చింది, డాక్టర్‌చేసిన ఇంక్షన్ల వలన కూడా సుఖప్రసవం
జరగలేదు.డాక్టర్ శివరావుకి అనుమానం కలిగి పరీక్ష చేసి
శిశువు అడ్డం తిరిగిందని కానుపు కష్టమన్నట్లు తేల్చి
చెప్పాడు.ఆపరేషన్ చేసి పిల్లని బయటకు తియ్యాలి ఆలస్యం చేస్తే
తల్లి ప్రాణం పోతుంది అని గౌరమ్మతో శివరాం అసలు విషయం
తేల్చి చెప్పాడు. లబో దిబో మంటూ మొత్తుకుంది, అందరు
దేవుళ్ళకూ మ్రొక్కుకుంది గౌరమ్మ.లక్ష్మికి అతి కషకటం మీద
ఆపరేషన్ జరిగింది అయినా ప్రయోజనం లేక పోయింది లక్ష్మి
మరణిం చింది, శిశువు బ్రతికింది. గౌరమ్మ దుఃఖ సాగరంలో
మునిగి పోయింది, గుండె చెరువయ్యేలా వలవలా ఏడ్చింది.
రానురాను కృంగి కృశించి పోతుంటే నలుగు రూ నచ్చజెప్పి
ఆమెను ఓదార్చారు.



ఆమెను చూస్తూ నేత్రానందం పొందే వారు. బ్రహ్మచారుల లివింగ్‌గా పోరుమోసిన వాళ్ళ రూమ్స్‌లో వివాహితులైన బుద్ధిమంతులు ఒకరో ఇద్దరో చిన్న ఉద్యోగులు,మరొకతను భార్యను వదిలేశాడు. నాలుగో రూములో ఉండే వ్యక్తి షా అతనిది షూ కంపెనీలో సేల్స్‌మెన్ ఉద్యోగం, తుంటరి. ఐదో రూంలో వ్యక్తి పాల ప్రాజెక్టులో సేల్సుమెన్, పేరు గంగారాం.ఏడోవాడు దృశ్యానందరావు.ఎనిమిదో రూము శివరావుకి సంబంధించిన పనికి మాలిన సామాను దాచే స్టోర్ రూమ్. వీళ్ళలోషా, గంగారామ్, దృశ్యానందం ముగ్గురూ శుంఠత్రయంగా ప్రసిద్ధికెక్కారు.ముగ్గురూ కూడబలుక్కున్నట్లుగా ఆమెను గుచ్చిగుచ్చి చూసేవారు.ఆమె వాళ్ళని గమనించినా ఏమీ అనేదికాదు.దానితో వాళ్ళు ఆమెను పిలిచి సబ్బులు, సిగరెట్లు ఒకటేమిటి ఏదో ఒకటి తెప్పించుకుని చిల్లర దండిగా ముట్టజెబు తుండేవారు.

అలా ఐదారు నెలలు గడిచి పోయింది.రామకోటి వచ్చాక తుంటరి త్రయాన్ని ఒక కన్నేసి గమనించడం మొదలు పెట్టాడు. వాళ్ళు అతగాన్ని లెక్క చేసేవాళ్ళు కాదు. లక్ష్మి రాత్రిళ్ళు శివరావు ఇంటికి రావడం మానేసింది. అనుకోకుండా శివరావు పెళ్ళాం పిల్లలతో పెళ్ళి కెళ్ళాల్సి వచ్చింది. ఆ రోజు శివరావు తల్లి గౌరమ్మను రమ్మని చెప్పింది.ఆమె వంట్లో బాగుండలేక రేపట్నుంచి వస్తాను,ఇవాల్టికి లక్ష్మిని పంపుతానంది. ఆ డ్యూటీ లక్ష్మి మీద పడింది.ఆ విషయం గంగారాం పసిగట్టి ఎంతో ఆనందంతో మిత్రులకు కూడా చెప్పి శ్రవనానందం కలిగించాడు.ఆకాశం ఉరుములతో ఢమరుక శబ్దం చేస్తుంది. శివరావు తల్లి లక్ష్మిని లోపలికొచ్చి పడుకోమంది.ఆమె నా కిలా పడుకోవడమే ఇష్టమంది. అప్పుడే మొదటి ఆట ఇంగ్లీషు మూవీ చూసొచ్చిన మిత్రత్రయం షా, గంగారాం, దృశ్యానందరావు వర్షంలో లైట్‌గా తడిసి అద్దె కొంపలో అడుగు పెట్టారు. తలలు తుడుచుకుని బట్టలు మార్చుకున్నారు. దృశ్యానంద రావుకి చూపింది ఇంగ్లీషు సినిమా రొమాంటిక్ థ్రిల్లరేమో నిద్ర రాక బైటకొచ్చి పిట్టగోడ పట్టుకుని సిగరెట్ కాలుస్తూ వర్షధారల్ని గమనిస్తూ ఉండిపోయాడు. ఆవలి లివింగ్ పై కాస్తంత దూరంగా శివరావు నివశించే పోర్షన్‌లో బయట మంచం మీద లక్ష్మి వళ్ళు తెలియకుండాపడుకొనివుంది.పైట పూర్తిగా పక్కకు తొలిగి పోయింది. కిందా పైనా ఎక్కడా ఏ పోర్షన్లోనూ లైట్లు లేవు తలుపు బిడాయించి గాఢ నిద్రలో వుండి పోయారు.పక్క రూములలో జనం కూడా గురకల్లో తేలిపోతున్నారు. దృశ్యానందం లో కోరిక పడగ విప్పి ఆడసాగింది. షా కూడా ఆనందం దగ్గరకు చేరాడు. ఇద్దరూ ఆ దృశ్యం చూశారు.షా గంగారామ్ ని పిలిచాడు ముగ్గురూ కూడబలుక్కున్నట్లున్నారు,వర్షం కుండపోతగా పడుతూనేఉంది.

ముగ్గురూ లక్ష్మి పడుకున్న మంచం దగ్గరకు నెమ్మదిగా దొంగ పిల్లుల్లా వెళ్ళారు. ఆమె అటు వైపుకు కదిలింది. వర్షం జోరు తగ్గలేదు.ఒకరు నోట్లో గుడ్డలు కూరేశారు, మరొకరు చేతులు, మరొకరు కాళ్ళు పట్టు కొని ఒక గదిలోకి మోసు కు పోయారు, అగది తలుపులు మూసేశారు. ఒకరు ఓణీ లాగారు,మరొకరు మరొకటి అలా ఆమె వస్త్రాలూడ్చి తనివితీరా ముగ్గురూ అనుభవించి తెలతెలవారుతుండగా చేతి నిండా డబ్బులు కుక్కి మంచం దగ్గరకు సాగనం పారు.లక్ష్మి శిలాప్రతిమలా అయిపోయింది.

మూడోనాడు సాయం కాలానికి శివరావు భార్యా పిల్లలతో ఇంటికి తిరిగి వచ్చాడు.లక్ష్మి రెండు రోజులదాకా ఆ ఇంటి ఛాయలకే రాలేక పోయింది.తల్లికి అతి కష్టం మీద తన గోడు చెప్పుకుంది.ఏడ్చింది పాపం గౌరమ్మ మాత్రం ఏం చేయగలదు.శివరావుకి కూడా ఈవిషయం చెప్పి చూసింది. తొందరపడితే మనకే నష్టమని పిల్లకు ఎంత తొందరగా పెళ్ళి చేస్తే అంత మంచిదని సలహా ఇచ్చాడు.గంతకు తగ్గ బొంతను చూసి గౌరమ్మ ఆమూడు ముళ్ళు కూతురికి శివరాం సాయంతో వేయించేసింది. లక్ష్మికి జరిగిన అన్యాయం ఎవరికీ తెలియనివ్వలేదు. తప్పు చేసిన తోడు దొంగలు తప్పించుకొని తిరగసాగారు. ఒకళ్ళిద్దరు రూము ఖాళీ చేసి గుట్టు చప్పుడు కాకండా పారిపోయారు.

పెళ్ళైన కొద్ది మాసాలకే నెల తప్పింది.నవమాసాలు నిండి పోతుండగా ఆమెను భర్త అనుమానించి వచ్చి చూడ్డం మానేశాడు. గౌరమ్మకు తేని దిగులు పగ్గుకుంది.పురుడొచ్చే రోజులొచ్చి శివరావు సలహా మేరకు ఆసుపత్రిలో జాయిన్‌చేశారు లక్ష్మిని. నొప్పులు ప్రారంభమయ్యాయి కానీ సుఖప్రసవం జరక్కుండా ఆమె గంటలతరబడి బాధ పడాల్సి వచ్చింది, డాక్టర్‌చేసిన ఇంక్షన్ల వలన కూడా సుఖప్రసవం జరగలేదు.డాక్టర్ శివరావుకి అనుమానం కలిగి పరీక్ష చేసి శిశువు అడ్డం తిరిగిందని కానుపు కష్టమన్నట్లు తేల్చి చెప్పాడు.ఆపరేషన్ చేసి పిల్లని బయటకు తియ్యాలి ఆలస్యం చేస్తే తల్లి ప్రాణం పోతుంది అని గౌరమ్మతో శివరాం అసలు విషయం తేల్చి చెప్పాడు. లబో దిబో మంటూ మొత్తుకుంది, అందరు దేవుళ్ళకూ మ్రొక్కుకుంది గౌరమ్మ.లక్ష్మికి అతి కషకటం మీద ఆపరేషన్ జరిగింది అయినా ప్రయోజనం లేక పోయింది లక్ష్మి మరణిం చింది, శిశువు బ్రతికింది. గౌరమ్మ దుఃఖ సాగరంలో మునిగి పోయింది, గుండె చెరువయ్యేలా వలవలా ఏడ్చింది. రానురాను కృంగి కృశించి పోతుంటే నలుగు రూ నచ్చజెప్పి ఆమెను ఓదార్చారు. ఆ కారణంగా రానురాను ఆమె గుండె రాయి చేసుకుంది.లక్ష్మి ఆపరేషన్ కోసం చేసిన అప్పు, లక్ష్మికి పుగ్గిన పిల్లా మిగలడం జరిగింది. శివరావే కొంత అప్పు ఇవ్వక్కరలేదు అని అన్నాడు. ఆమె పూర్యంలా తన పాత పనుల్లో లీనమైపోయింది.ఆ పిలంలను పెంచలేక పెంచు కుంటానంటే ఎవరికో ఇచ్చేసింది.


కొడుకు రామారావుని శివరావు భూమీ పుట్రా చూసేటువంటి గుమాస్తా పనిలో పెట్టించింది.దానితో తాత్కాలికంగా ఆమె కొంతలోకొంత ఉపశమనం పొందగలిగింది. రానురాను రామారావు కూడా అదుపాజ్ఞలు లేక దుర్వసనాలకు బానిసై చిత్తం వచ్చినట్లు నడుచుకోసాగాడు.గౌరమ్మ అతగాడి బాధ్యత మరింక మోయగల శక్తి లేక పెళ్ళిచేసి వేరు పెట్టి, నీ సంసారం నువ్వు చూసుకోమంది. కోతికి కొబ్బరి కాయ దొరికినట్లు రామారావు తల్లిని వదిలి పెళ్ళాం బెల్లంగా భావించి వేరే మకాం పెట్టుకున్నాడు. శివరావు తనకు శిస్తు తాలూకూ వసూళ్ళు సరిగా ముట్టక పోవడంతో రామారావుని గుమాస్తాగా తొలగించాడు.మరోచోట లారీ ట్రాన్స్ పోర్ట్‌లో ఉద్యోగం ఇప్పించాడు.

అందులో ఉద్యోగం చేస్తూనే మరో ఆమెతో పరిచయం పెంచుకొని తాళి కట్టిన భార్యను నిర్లక్ష్యం చేయసాగాడు.ముందు భార్య కోర్టుకెక్కింది, గౌరమ్మ కొడుకు విషయంలో కలుగజేసుకోలేదు. తనకి పట్టనట్లు ఊరుకుంది.రామారావు గత్యంతరం లేక ముందు భార్యను ఏలుకోక తప్పలేదు.ఉంపుడు గత్తె తాలూకు వ్యక్తులు రామారావుకి దేహశుద్ధిచేశారు. దానితో కాస్త దారిలో పడ్డాడు. గౌరమ్మ కొడుకు రామారావు ఈదేశంలో పేదతనం శాపం. ఆ కారణంగా గౌరమ్మ, లక్ష్మి, రామారావుల వంటి వాళ్ళ జీవితాలు అనేక మార్పులకు లోనుకావడంలో ఆశ్చర్యమేముంది. ఒక వేళ లక్ష్మి లాంటి అభాగ్యురాలు బ్రతికున్నా ఆదరించే వారెవ్వరు.భర్త పోయి గౌరమ్మకి పుట్టెడు దుఃఖం దక్కింది. బిడ్డలకోసం బతుకుదామంటే లక్ష్మి మానభంగానికి గురై బిడ్డని కని బిడ్డని కని తాను చని పోయి తల్లికి కడుపుకోత మిగిల్చింది. ఉన్న కొడుకు కానివాడై, అక్కరకు రానివాడై ఆవేదన మిగిలింది.

ఎం.సూర్యనారాయణ రాజు

ఈ ప్రపంచం కఠినాతి కఠినమైంది. ఈ వాస్తవాన్ని ఎదుర్కోవడంలోనే సంతోష రహస్యం ఇమిడి వుంది. -బెర్ట్రండ్ రస్సెల్

సూర్య బుడత



సింహం కథ





ఒకసారి లండన్‌లో అడవి జంతువులను ప్రదర్శించారు. ప్రదర్శనకు రుసుముగా ప్రేక్షకులను డబ్బు లేదా కుక్కలను, పిల్లులను జంతువులకు ఆహారం కోసమని తీసుకురమ్మన్నారు.

ఒక మనిషి ఆ అడవి జంతువులను చూడాలనుకున్నాడు. వీధిలో తనకు కనబడిన ఒక చిన్న కుక్కపిల్లను పట్టుకుని మృగశాలకి వెళ్లాడు. మృగశాల సేవకులు అతను తెచ్చిన కుక్కపిల్లను ప్రవేశ రుసుంగా తీసుకొని అతణ్ణి లోపలకు వెళ్ళనిచ్చారు. సింహానికి ఆహారంగా ఆ చిన్నకుక్కపిల్లను సింహం బోనులో పడేశారు.

ఆ కుక్కపిల్ల తోక ముడుచుకుని, బోనులో ఓ మూల నక్కింది. సింహం కుక్కపిల్ల దగ్గరకు వెళ్ళి, దానిని వాసన చూసింది.

కుక్కపిల్ల వెల్లకిల పడుకుని, పంజాలు పైకెత్తి తోక ఆడించింది.

సింహం తన పంజాతో కుక్కపిల్లను తాకి, దానిని పక్కకు తిప్పి, నిలబెట్టించబోయింది.

కుక్కపిల్ల చెంగున లేచి, తన వెనుకకాళమీద సింహం ఎదుట కూచుంది.

సింహం తన పంజాతో కుక్కపిల్లను తాకి, దానిని పక్కకు తిప్పి, నిలబెట్టించబోయింది. కుక్కపిల్ల చెంగున లేచి, తన వెనుకకాళమీద సింహం ఎదుట కూచుంది.

సింహం కుక్కపిల్లను నిదానండా చూసి, తల ఇటూ అటూ ఆడించిందే కాని, దాన్ని ముట్టుకోనైనా లేదు.

మృగశాల యజమాని అక్కడకు వచ్చి, సింహం కోసమని పెద్ద మాంసపు ముక్కను బోనులో పడవేశాడు. సింహం ఆ మాంసపు ముక్కను చీల్చి, ఓ ముక్కను కుక్కపిల్ల ముందు వుంచింది.

సాయంకాలం సింహం నిద్రపోయేందుకని పడుకోగా, కుక్కపిల్ల సింహం పక్కకు చేరి, తన తలను సింహం పంజాపైన పెట్టుకుని నిద్రపోయింది.

కుక్కపిల్ల సింహంతో కలిసి బోనులోనే వుంటూండేది. అయితే సింహం దానిని ముట్టుకునేదికాదు. తన ఆహారం తను తినేది. తన జాగాలో తను పడుకునేది. అప్పుడప్పుడు కుక్కపిల్లతో ఆడుకునేది. ఇలా కొన్నాళ్ళు గడిచింది.

ఒకనాడు ఓ కులీనుడు మృగశాలకు వచ్చి సింహాన్ని చూసినప్పుడు, కుక్కపిల్లను చూసి ఆ కుక్కపిల్ల తనదేనని గ్రహించాడు. ఆ కుక్కపిల్ల తనదని అతడు మృగశాల యజమానితో చెప్పి, దానిని తనకు ఇవ్వాల్సిందని కోరాడు. మృగశాల యజమాని అందుకు ఒప్పుకున్నాడు. కాని దానిని బోనులోనుంచి బయటికి తీసేందుకని అతడు బోనుదగ్గరకు ఇంకా వెళ్లాడో లేదో, అప్పటికప్పుడే సింహం రౌద్రమైపోయి, గుర్రుమంది. సింహం, కుక్కపిల్ల రెండూ కలసి ఒకే బోనులో జీవించతుండేవి. ఆ విధంగా ఒక ఏడాది గడిచిపోయింది. మరుసటి యేడాది కుక్కకి జబ్బుచేసి చచ్చిపోయింది. సింహం తిండితినడం మానేసింది, కుక్కపిల్లను వాసన చూసింది, నాకింది, దాన్ని పంజాతో తాకింది.

కుక్కపిల్ల చనిపోయిందని సింమం ఎప్పుడైతే తెలుసుకుందో, అప్పుడు అది తటాలున ఒక్క ఎగురు ఎగిరింది. వెంట్రుకలు నిక్కబొడుచుకుంది. తోకను ఒక పక్కనుండి మరో పక్కకు రివ్వురివ్వుమని ఆడించి, పిక్కలను తోకతో చెళ్లున కొట్టుకుంది. బోనుగోడలపైన విరుచుకుపడింది. బోను ఇనుప చువ్వలనూ, నేలనూ కొరకడం మొదలెట్టింది.

ఈ రోజంతా అది బోనును బాదుతూ, బోనులో ఇటు అటూ తిరుగుతూ గర్జించుతూనే వుంది. తరువాత, చచ్చిపోయిన కుక్కపిల్ల పక్కనే పడుకుని స్థిమితపడింది. చచ్చిన కుక్కపిల్లని బోనులో నుంచి ఎలాగైనా తీసివేయాలని అనుకున్నాడు మృగశాల యజమాని. కాని దాని దగ్గరకు సింహం ఎవ్వరినీ రానిచ్చింది కాదు. మరొక చిన్నకుక్కను సింహానికి ఇస్తే అది తన దు:ఖాన్ని మరచిపోతుందని యజమాని అనుకుని, మంచి చురుకైన ఒక చిన్న కుక్కను బోనులోకి వదిలాడు. కాని సింహం దానిని చూసీచూడడంతో ముక్క ముక్కలుగా చీరి పారేసింది. మరి కాస్సేపటికి సింహం చచ్చిపోయిన కుక్కపిల్లను తన పంజాలతో కౌగిలించుకుని, ఐదు రోజులు అలా పడుకుంది. ఆరవ రోజున సింహం కూడా చనిపోయింది.

సెల్‌ఫోన్

'ఒరేయ్ శ్రవణ్! కాలేజీకి టైమవుతుంది. నిద్రలే నాన్నా. ఇంకా ఎంతసేపు పడుకుంటావ్" అంటూ పిలిచింది తల్లి శ్రావణి. " నేను కాలేజీకి వెళ్లను నేను చదువుకోను" అని జవాబిచ్చాడు శ్రవణ్". ఎందుకురా ఏమయింది ? అంది తల్లి." నాకు కొత్తబండి కావాలని నెల రోజుల నుంచి చెప్తుతున్నా. అయినా కొనిస్త లేరు. నాకు బండి , సెల్ ఫోన్ కావాలి ఒక్కొక్కడు మెడల బంగారం చైన్, చేతికి బ్రాస్‌లెట్, ఉంగరాలు, కొత్తకొత్త డ్రెస్‌లు వేసుకుని బండ్ల మీద కాలేజీకి వస్తున్నారు. మీనాన్న టీచరు నీవు గిట్ల ఎందుకు వస్తవు అని నాఫ్రెండ్స్ అడుగుతున్నారు" అన్నాడు శ్రవణ్. "నీ తమ్ముని చూస్తే అట్లున్నడు . వానికి మెదడు వికసించడం లేదు. చదువు రాదు. తిని తిరగబట్టే. కొంచెము చదువు అచ్చినోడివి ఇట్లా చేయవడితివి" అని బాధపడింది శ్రావణి." తాతలు సంపాదించిన ఆస్తి లేదు. ఒక్క ఉద్యోగం మీద ఎన్ని కోరికలు నేరవేరుతాయి. నాకూ బంగారం పెట్టుకోవాలని లేదా ? నల్లపూసలు తోని కాలం గడుపుతున్నా . నాకు మంచి బట్టలు కట్టుకోవాలని లేదా? మీరు మంచిగ ఉంటే చాలు అని అనుకుంటున్నా . మీ నాన్నను ఎప్పుడన్నా బాధపెట్టినా . మీనాన్నమ్మ , తాతయ్యల మందులకే డబ్బంతా ఖర్చు కావట్టే " అని ఏడ్చింది శ్రావణి." ఇంకా రెండు సంవత్సరాలు మీరు ఖర్చు పెడితే నా చదువు అయిపోతది. నేను ఏదో ఒక పని చేసి బతుకుతా . అప్పుడు మీరు నాకు ఇవ్వవలసినఅవసరం లేదు. నా కోరిక బండి, సెల్‌ఫోన్ కావాలి " అని మంకుపట్టు పట్టాడు శ్రవణ్.

"నాన్న బయటకు వెళ్లాడు వచ్చినంక చెబుతా, నీవు లేచి కాలేజీకి వెళ్లు" అంది తల్లి.

"నాన్న వచ్చినాంక నేను లేస్తా" అన్నాడు శ్రవణ్.

– ----------

వెంకటేశం బజారు నుండి కూరగాయలు తీసుకుని వచ్చాడు.

"శ్రవణ్ నిద్రలేవలేదా?కాలేజీకి పోడా" అన్నాడు వెంకటేశం.

"వానికి బండి, సెల్‌ఫోన్ కొనిస్తే కాలేజీకి పోతాడట. లేకుంటే చదువుకోడట! " అంది శ్రావణి."చిట్టి కడుతున్నా అది ఎత్తి నెలరోజుల వరకు బండి, సెల్‌ఫోన్ కొనిస్తా లేచి కాలేజీకి పొమ్మను " అని చెప్పి స్కూలుకు వెళ్లి పోయాడు వెంకటేశం.

ముసుగు కప్పి పడుకున్న శ్రవణ్ , తండ్రి మాటలు వినగానే లేచి సంతోషంతో గంతులు వేశాడు. అన్నట్లుగానే నెల రోజులకు బండి , సెల్‌ఫోన్ కొనిచ్చాడు వెంకటేశం.

" ఇది కొనియ్యి అది కొనియ్యి అని ఆడించినట్లు కాదు .బుద్దిగా చదివి మంచి ర్యాంకు తెచ్చుకోవాలి" అంది శ్రావణి."తప్పకుండా చదువుతాను అమ్మా!" అన్నాడు శ్రవణ్. శ్రవణ్ ఎంత అల్లరి చేస్తాడో అంత మంచిగా చదువుతాడు తన క్లాసులో . సెకండు మార్కులు తనవే. అన్నట్లుగానే చాలా కష్టపడి చదివాడు శ్రవణ్ . ఈ రోజు ఆఖరు పరీక్ష" అమ్మా ! నేను పరీక్ష రాసి మా ఫ్రెండ్సు ఇళ్లకు వెళ్లొస్తా నా కొరకు ఎదురు చూడకు" అన్నాడు శ్రవణ్.

"రేపు పోదువు లేరా! ఈ రోజు రెస్టు తీసుకో .ఇప్పటి దాకా చదివావు కదా!" అంది తల్లి .

శ్రవణ్ పరీక్ష రాసి బయటకు వచ్చాడు. బాగా రాశానని తృప్తితో బండి నడుపుతున్నాడు. జేబులో ఉన్న సెల్ మోగింది. సిద్దిపేటలో ఉన్న ఫ్రెండ్ మహేశ్ ఫోన్ చేశాడు. పరీక్షలు ఎలా రాశావని బండి నడుపుతూ మాట్లాడుతున్నాడు. ఎదురుగా వస్తున్న ఆటోను బండి గుద్దేసింది. ఎగిరి కిందపడ్డాడు శ్రవణ్. స్పీడ్ గా వెళ్లకపోవడంతో కాలుమాత్రమే విరిగింది. లేకపోతే ప్రాణాలు పోయేవి.శ్రవణ్ మేనమామ కైలాసం హాస్పిటల్‌కు వచ్చి " సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ బండి నడపడమేమిటీ? నేటి యువతకు ఇదో పెద్ద షోకయ్యింది. మొన్న విక్రం అనే అబ్బాయి బండి నడుపుతూ సెల్‌లో మాట్లాడాడు ఎదురుగా వస్తున్న లారీ గుద్ది అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు " అంటూ కోప్పడ్డాడు."ఫోన్ వద్దురా అంటే వినకపోతివి? కాలు విరిగింది. హాస్పిటల్ ఖర్చులెట్లా పెట్టుకోవాలే. నీ చదువు ఖర్చులెలా భరించాలి? " అంటూ తల్లి శ్రావణి ఏడ్చింది. "అమ్మా ! ఇక నుంచి బండి నడుపుతూ సెల్ మాట్లాడను ఐనా ఇప్పుడు నాకు సెల్‌ఫోన్ వద్దు " అంటూ లెంపలేసుకునానడు శ్రవణ్.

చుక్కలు కలపండి



రంగులు వేయండి



తేడాలు గుర్తించండి



ఇతరులు మనల్ని ఎలా గౌరవించాలని కోరుకుంటామో, ఇతరుల్ని మనం అలాగే గౌరవించాలి - షేక్స్పియర్

వాత్సాయయన



ఖర్చు చేసు కోమని చెప్పండి.

★ అప్పుడప్పుడు ఆమె ఆరోగ్యం గురించి అడుగుతుండండి. ఆమె మూడ్‌ను బట్టి శృంగార కార్యకలాపాలలో విజృంభించండి. అంతేగానీ ఆమెకు ఇష్టం లేకుండా ఉన్నప్పుడు ఆమెను ఇబ్బంది పెట్టొద్దు.

★ అప్పుడప్పుడు ఇద్దరూ కలిసి షాపింగ్‌లకు... సినిమా లకు లేదా దగ్గరలో ఉన్న ఏ పబ్లిక్ పార్క్‌కో... కనీసం ఏ గుడికో వెళ్లడం మరిచిపోకండి...

★ ఇద్దరూ...కలిసి ఇంటి సమస్యలేమైనా ఉంటే కలిసి చర్చించుకోండి. లేదా ఏదైనా ఇంట్లో చేయ బోయే ఫంక్షన్ గురించో...ఏమీ లేకపోతే ఇద్దరూ మీ తీయని అనుభూతు లను ఆప్యాయంగా ఒకరికొకరు చెప్పుకోండి.

★ పబ్లిక్ స్థలంలో అంతా చూస్తున్నప్పుడు మీరు మీ భార్య చెయ్యిపట్టుకుని నడవండి. లేదా...ఆమె భుజంపై చెయ్యి వేసి నడవండి. మీ భార్యలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

★ చీటికి మాటికి ఆమెను చికాకుపెట్టకండి. ఒక వేళ ఆమె చికాకుగా ఉన్నప్పుడు తొందరపడి ఏదైనా మాట యంలో చాలా చిరాకుగా ఉంటారు. అటు వంటప్పుడు వారికి భరించలేనంత చికాకు ఉంటుంది. ఆ సమయంలో వాళ్లను కదిలించ కుండా ఉండటమే మంచిది. అవసర మైతే ఆమెకు ఆ సమయంలో ఇంటిపనులలో మీరు పూర్తిగా సహకరించాలి. ఆ మూడు రోజులు ఆమెకు పూర్తి రెస్ట్ ఇవ్వాలి.

★ నెలకి ఒకసారైనా ఇద్దరూ కలిసి ఏదైనా రెస్టారెం టుకో... మంచి హోటల్‌కో వెళ్లాలి. అక్కడ ఆమెకు ఇష్ట మైనదానినే మీరు కూడా ఆర్డర్ ఇచ్చి... ఇద్దరూ ముచ్చట్లు చెప్పు కుంటూ కాలక్షేపం జచేయాలి.

★ ఎంత సంపాదిస్తున్నారో... ఏ ఉద్యోగం చేస్తున్నారో మీ భార్యకు అవసరం లేకున్నా మీరు తెలియజేయండి.

★ నలుగురిలో మీ భార్యను కించపరిచినట్లు మాట్లాడ కండి. అవసరం అయితే మీ భార్య సహకారంతోనే మీరు

మా ఆయన బంగారం

ఔను..ఈ మాట తన భార్య చేత అనిపించు కోవా లని ప్రతి భర్తకూ ఉండటం సహజం. పదిమంది ముందు తన భార్య కితాబునిస్తోం దంటే... ఆమె ఆ భర్తతో ఎంత ఆనందకరమైన జీవితం అనుభవిస్తోందో తెలుస్తుంది. కొంత మంది ఆడ వాళ్లు... నలుగురి ఎదుటే ఆ మా ఆయనా ఉన్నాడు ఎందుకు దండగ..ఓ ముద్దు లేదు.. ముచ్చటా లేదు... అంటూ ఈసడించు కుంటూ మాట్లాడతారు. ఏ మగవారైనా ఆడ వారిని తమ అదుపాజ్ఞలలో ఉంచుకోవడానికి ప్రయత్నించ కూడదు. ఇక్కడ ఇగోలకు తావు లేదు.

మంచి భర్త అనిపించుకోవా లంటే...

★ ముందుగా భర్తలు అనేవారు ఇగోల నుండి బయట పడాలి. నిజానికి కొన్ని ఇళ్లలో భర్తలే సంపాదించినా వాళ్లు ఇంటికొచ్చేసరికి ఇల్లు ప్రశాంతంగా... చూడచక్కగా ఉంచి...కడుపు నిండుగా విందు భోజనం చేసిపెట్టే ఇల్లాలిదీ ఉద్యోగిని పాత్రే అన్న సంగతి మగవారు గుర్తెరగాలి.

★ ఇంటికి సరిపడ సరుకులు అన్నీ మగవారే తేనవసరం లేదు. కొన్నిసార్లు ఆడవారికి కూడా అవకాశం కల్పిం చండి. అవసరం అనుకుంటే సరుకులలో ఆవిడ డబ్బులు మిగిల్చా రనుకోండి... ఆప్యాయంగా ఆ డబ్బులు ఆమెనే అన్నా... టేకిట్ ఈజీగా తీసుకోండి. ఆ తర్వాత తప్పుతెలుసుకుని ఆమే బాధపడుతుంది.

★ ఇంటి పనుల్లో అప్పుడప్పుడు ఆమెకు ఇష్టం అయితే మీరు కూడా వచ్చిరాని వంటలు ఎప్పుడైనా సెలవరోజుల్లో ప్రాక్టీస్ చేయండి.

★ ఇంటిని శుభ్రం చేయడంలో ఆమెకు సహకరించండి. ఏవైనా మీ ఆఫీస్‌కు సంబంధించిన ఫైల్స్ అన్నీ కూడా మీరు సెపరేట్‌గా ఏదైనా ర్యాక్‌లో పెట్టుకోండి. చీటికీమాటికీ అవి, ఇవీ కనబడటంలేదని ఆమెను సతాయించకండి.

★ ముఖ్యంగా ఆడవారు మెన్సెస్‌కు ముందు... ఆ సమ ఇంతవారయ్యారని తెలియజెప్పండి.

★ నగలు, చీరలు కావాలని మంకుపట్టుపట్టే ఆడవారికి మీ ఆదాయం ఎంతో వివరంగా తెలియజేయండి. సాధ్యమై నంతవరకూ ఆమెను కన్విన్స్ చేయండి.

★ అప్పుడప్పుడు ఆమె చేసిన పనులకు గుర్తింపుగా ఏదై నా చిన్న చిన్న గిఫ్ట్‌లు ఇవ్వండి. అంతకంటే ఆమె కష్టపడి చేసిన పనిని కనీసం మెచ్చుకోవడానికైనా ప్రయత్నించండి.


★ కనీసం అప్పుడప్పుడైనా నీ లాంటి భార్య దొరకడం నిజంగా నా అదృష్టం అని మెచ్చుకోండి.... ఇలా చేస్తే మీరు బంగారం లాంటి భర్త అని తప్పక అనిపించుకుంటారు.

విజ్ఞాన వాస్తు

అలాగే వాయువ్య దిశను చూస్తూగాని, నైరుతి దిశను చూస్తూ ప్రశ్నిస్తే, శల్యాలు తప్పకుండా ఉంటాయి.

పడమర, దక్షిణ దిశలను చూస్తూ పరిశీలిస్తే ఆ భూమిలో తప్పక శల్యాలు ఉంటాయి.

ప్రశ్న లగ్నాన్ని అనుసరించి శల్యాలు చెప్పే పద్ధతి



ప్రశ్నలగ్నం స్థిర రాసుల లగ్నాలైతే, ఆ భూమిలో శల్యా లుంటాయి. చరద్విస్వభావ రాసులైతే, శల్యాలు దృశ్యాదృశ్యంగా ఉంటాయి. ఏ లగ్నమైనా లగ్నం, చతుర్థం, దశ మం, సప్తమాల్లో పాప గ్రహాలు ఉంటే తప్పక శల్యాలుం టాయి. లగ్నానికి శుభగ్రహ దృష్టి ఉంటే శల్యాలు ఉండవని చెప్పాలి.

ప్రశ్నలగ్నం చరలగ్నమైతే 4 అడుగుల లోతున, స్థిర లగ్నమైతే 2 అడుగుల లోతున, ద్విస్వభావ లగ్నమైతే, 3 అడుగుల లోతున శల్యాలు ఉంటా యని శాస్త్రకారులు నిర్దేశిం చారు.

చతుర్థంలో సహజ శుభగ్రహాలు కాకుండా, శని లేదా, రాహువు లేదా కుజుడు లేదా రవి ఉన్నట్లయితే, తప్పకుండా శల్యాలు ఉంటాయి. చతుర్థంలో ఉన్న గ్రహానికి అవి శత్రు క్షేత్రమైతే తప్పకుండా శల్యాలుంటాయి.

చతుర్థాత్ చతుర్థమైన (భావాత్ భావం) సప్తమంలో కూడా పై విధంగా గ్రహాలు ఉంటే, స్థలం దోష భూయిష్టమైందని చెప్పాలి.

భూపరిశోధనకు ప్రశ్నలగ్నంలో చతుర్థ శుద్ధి అవసరం. కేంద్ర, కోణాల్లో శుభగ్రహ సంబంధం ఉంటే స్థలం శుద్ధిగా ఉందని చెప్పావచ్చు. కేంద్రంలో పాప గ్రహాలు ఉంటే, ఒక్కొ క్కసారి భూమిలో శల్యాలు ఉండకుండా ఆ ప్రదేశంలో దేవ, యక్ష పిశాచాదులు ఉంటాయి. రవి ఉంటే దేవతలు, కుజుడు ఉంటే క్షేత్రపాలుడు, రాహువు ఉంటే యక్షులు, కేతువు ఉంటే, నాగులు తదితర దోషాలు ఉం టాయి.

దీనితో పాటు శాస్త్రకారుడికి ఉపాసన బలం ఉంటే మరిన్ని విషయాలు స్పష్టం చేయడానికి అవకాశం ఉం టుంది.

ప్రశ్నపద్ధతి

శల్యాలు ఏ దిశలో ఎంత లోతులో ఉన్నాయని చెప్పడానికి ఈ క్రింది విధానాలను అనుసరిస్తారు.

1. లగ్నాధిపతి చతుర్థానికి ఎన్ని డిగ్రీల దూరంలో ఉంటే, అన్ని అంగుళాల లోతున శల్యాలు ఉన్నాయని చెప్పాలి.
2. లగ్నాధిపతికి గాని చతుర్థాధిపతికి గాని పాప గ్రహ సంబంధం ఉండి, ఆ పాపగ్రహం లగ్న చతుర్థాధిపతులకు ఎన్ని డిగ్రీల రూపంలో ఉంటే అన్ని అంగుళాల లోతులో శల్యాలు ఉంటాయని చెప్పాలి.
3. చతుర్థంలో ఉన్న పాపగ్రహం, లగ్న చతుర్థాధిపతుల సంబంధం ఉన్న పాప గ్రహాన్ని బట్టి, సప్తమంలో ఉన్న పాప గ్రహం బట్టి, వాటి కారకత్వాల ఆధారంగా ఏ శల్యాలు ఉన్నాయో తెలుసుకోవచ్చు.
4. స్థలంలో ఏ ప్రదేశంలో శల్యాలు ఉన్నాయో తెలుసుకోవడానికి ఈకింది పద్ధ తులను అనుసరించవచ్చు.

ప్రశ్న లగ్నం తూర్పుగా అనుకొని ప్రశ్న లగ్నాత్ తూర్పున రెండు రాసులు, ఆగ్నేయం ఒక రాశి, దక్షిణం రెండు రాసులు, నైరుతి ఒక రాశి, పడమర రెండు రాసులు, వాయువ్యం ఒక రాశి, ఉత్తరం రెండు రాసులు, ఈశాన్యం ఒక రాశిగా గుర్తించి లగ్నాత్ ఏయే భావాల్లో పాప గ్రహాలు ఉన్నాయో ఆయా స్థలాల్లో దోషం ఉంటుంది. చతుర్థంలో పాప గ్రహాలుంటే, స్థల మధ్య భాగంలో దోషం ఉంటుం దని చెప్పాలి.

శల్య నిరూపణ చేసిన తర్వాత శుభ సమయం ఆధారంగా శల్యాలను తీసి, మంచి మట్టితో ఆ గుంతను పూడ్చి, స్థలశుద్ధి జరిపి, ఆ తర్వాత యజమాని గృహ నిర్మాణాన్ని చేపట్టాలి.

జాతకుని చతుర్థ భావం దోష భూయిష్టమైనట్లయితే, యజమాని నివసించే స్థలంలో తప్పక దోషాలుంటాయి. అటువంటి స్థలంలో జాతకంలో చతుర్థ భావంలో ఉన్న పాప గ్రహానికి శాంతి చేసి, స్థల శుద్ధి చేసి ఆ తర్వాతే గృహ నిర్మాణాన్ని ప్రారంభించాలని లాల్‌కితాబ్ గ్రంథం చెబుతోంది.

వర్గాక్షర ప్రశ్న ద్వారా శల్యాలను గుర్తించడం

యజమాని శాస్త్రవేత్తను ప్రశ్నించడానికి వచ్చినప్పుడు అతనిని ఈ విధంగా చెప్పమని అడగాలి.

1. దేవత పేరు, 2. వ్యక్తి పేరు, 3. పండు పేరు చెప్పమని ఆ నామాలను రాసు కుని, ఆ తర్వాత రాసుకున్న పేర్ల యొక్క ప్రథమాక్షరాలను ఒక చోట రాసుకుని, నవకోష్టక చక్రమాధారంగా ఆయా అక్షరాలు ఏయే దిక్కుల్లో ఉన్నాయో చూసి, ఆ దిక్కుల్లో శల్యాలు ఉన్నాయని చెప్పాలి.

నవకోష్టక చక్రం

పొడవులో నాలుగు నిలువు రేఖలు, అడ్డంగా నాలుగు రేఖలు గీసినట్లయితే, తొమ్మిది గళ్ల చక్రం ఏర్పడుతుంది.

-సుసర్ల బాబురావు
ఎం.ఏ (ఆస్ట్రాలజీ)

కిరీటం అలంకరించుకొన్న శిరస్సు సుఖాలకు దూరం కావలసి వస్తుంది. -షేక్స్‌పియర్

జాతకం

వృశ్చికరాశి లక్షణాలు

వీరికి మనస్సు చంచలంగా ఉంటుంది. ఊహాశక్తి మాత్రం అధికంగానే ఉంటుంది. ఇతరులు చేసే పనిని చూడగానే చక్కగా అనుకరించగల శక్తి వీరికుం టుంది. దానధర్మాలలో ఆసక్తి ఉంటుంది. ఇతరులు చేసిన తప్పులను కూడా క్షమిస్తారు. ఒకసారి ధైర్యం, మరోసారి చికాకు, అధైర్యం, ఒకసారి పనిని సక్రమంగా నెరవేర్చ డం, మరోసారి మధ్యలో మానేయడం ఇలా ఉంటుంది వీరి వ్యవహారం. అంటువ్యాధులకు వీరు దూరంగా ఉండాలి. వీరికి తేలికగా కోపం వస్తుంది. ఆ కోపంలో ఎలా మాట్లాడుతున్నారో గుర్తించకుండా మాట్లాడి ఇబ్బందుల నెదుర్కొంటారు.

వీరి ఆకారం కొంచెం పొడవుగా ఉండి అమరిన శరీర సౌష్ఠవంతో అందంగా కనిపిస్తారు. వీరి స్వభావంలో ఇతరుల దోషాలను హేళన చేసే తత్త్వం ఉంటుంది. తాము నిర్వహించే కార్యాలను పట్టుదలతో ఇతరులచే వేలెత్తి చూపించుకొనని రీతిలో నిర్వహించి అందరికంటె నేనే ఘనుడను అనే భావాన్ని పొందుతారు. మనోభావాలు బైట పడకుండా చక్కగా నటించగలరు. వీరికి కోపం ఎక్కువే. దైవ సంబంధమైన విషయాల్లో ఆసక్తి ఉంటుంది. వీరిలో స్వార్థచింతన ఇతరులు గుర్తించలేని రీతిలో ఉంటుంది. కాని మొండిగా ప్రవర్తించే తీరు ఇతరులకు బాధ కలిగి స్తుంది. రహస్యాలు గుర్తిస్తారు. తమను తామ కాపాడు కొనుటలో నేర్పు కలిగి ఉంటారు. ఇతరులను తమకు అనుకూటయిభీలంగా మలచుకొంటారు. సంభాషణా నైపుణ్యము, లేఖన నైపుణ్యము కలిగి ఉంటారు. ఎటువంటి వాతావరణంలోనైనా చక్కగా ఇమిడిపోగలరు. దుష్టులతో స్నేహం వలన వీరు జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇతరులకు ఉపకారం చేసినా అది మరొకరికి తెలియడం వీరికి ఇష్టం ఉండదు. వీరి మనస్సులోని భావాలు గ్రహించడం కష్టం. వీరి జీవిత భాగస్వామికి అనారోగ్యావకాశాలు ఉంటాయి. వీరు ప్రతి పనిని స్వయంగా పరిశీలించుకొనినగాని తృప్తి పడరు. ఇతరులు చేసే పనులు వీరికి నచ్చవు. ఇతరులకు నీతిబోధ చేస్తారు.

వీరికి పనులయందు శ్రద్ధ ఎక్కువ. ఆ శ్రద్ధ తీవ్రస్థాయి చేరుకొని ఆ శ్రమవల్ల అనారోగ్యం కలిగేవరకూ శ్రమ పడతారు. సుఖములనుభవించడం విషయంలో కూడా అట్టి తీవ్ర స్వభావమే కలిగి ఉంటారు. వీరి తీవ్ర స్వభావానికి తట్టుకొనలేక కొందరు మిత్రులు కూడా శుత్రువులుగా మారతారు. వీరి మనస్సు లోతైన విషయాలు కలిగి ఉంటుంది. ఆ శక్తిని శాస్త్రీయములైన విషయములలో వినియోగించినచో గొప్ప పాండిత్యం సంపాదించగలరు. అలా కాకపోతే ఇతరుల తప్పులను గ్రహించుటయందే కాలం గడిచిపోతుంది. వీరికి పోటీలో విజయం సిద్ధిస్తుంది. విద్యా విషయంలో ఇట్టి పోటీ వీరిని ఉత్తమ స్థాయిలో నిలబెడుతుంది.

పేరు: రఘువీర్, పుట్టిన తేది: 30-07-1979
పుట్టిన సమయం: ఉదయం 07-38 ని॥లకు
పుట్టిన ఊరు: మహబూబ్ నగర్

నాకు స్థిరమైన ఉద్యోగం లేక భాదపడుతున్నాను. నాకు ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా? ఒకవేళ వస్తే ఎప్పుడు రావచ్చు? నా వివాహం ఎప్పుడు జరుగుతుంది?

మీకు నడుస్తున్న సమయం ఇబ్బందికరంగా ఉంది. 2015 దాకా ఏలినాటి శని వున్నది. అందుకే స్థిరత్వం లేదు. కొన్ని పరిహారాలు పాటించాలి. గవర్నమెంట్ ఉద్యోగం సూచనలు తక్కువగానే వున్నాయి.

★ దక్షిణ ద్వారం పనికిరాదు. తూర్పు, ఈశాన్యం మంచిది.

★ సంవత్సరానికి ఒకసారి శని, గురు, జపం, హోమం చేయండి.

★ కనకపుష్యరాగం + కెంపు (ఒక కేరెట్ పైన) కలిపి కుడిచేతి ఉంగరం వేలికి ధరించండి.

★ ప్రతి మంగళ వారం 'సు బ్రహ్మణ్య స్వామి' దేవాలయం సందర్శిం చండి.

★★★



నే న్ ు ప్రతివారం 'సూర్య' అదివారం అనుబంధంలో మీ శీర్షిక చదువుతుంటాను. జ్యోతిష్యంలో మీరిచ్చే సలహాలు ఎంతో ఉపయుక్తగా ఉంటున్నాయని తెలిసి... మీకు ఈ మెయిల్ వ్రాస్తున్నాను.
నా పుట్టిన తేది: 10-02-1992
సమయం: రాత్రి 8-23 ని॥పేరు: రాజశేఖర్, జన్మస్థలం: నాగపూర్ (మహారాష్ట్ర)నా భవిష్యత్తు ఎలా వుంటుంది? నాకు ప్రభుత్వ ఉద్యోగ యోగం ఉన్నదా? నా జాతక ఫలితాలు సంపూర్ణంగా తెలుప గలరని ప్రార్థన. నా ఆరోగ్యం సంపూర్ణంగా తెలుపండి.

ప్రభుత్వ ఉద్యోగం వచ్చే సూచనలున్నాయి. జాతక ఫలితాలు ఈ శీర్షిక ద్వారా సంపూర్ణంగా తెలుపలేము. పర్సనల్‌గా అపాయింట్‌మెంట్ తీసుకొని కలవగలరు. ఈ క్రింది పరిహారాలు పాటించండి.

★ ఆరోగ్యం కోసం 'క్రీం అచ్యుతానంత గోవిందా!' శ్లోకాన్ని నిత్యం 1108 సార్లు పఠించండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....
పుట్టిన తేదీ : ....
పుట్టిన సమయం : ....
పుట్టిన ఊరు (మండలం) : ....
ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha,
Plot.No: 185, M.C.H. NO.258/1/185,
siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City,
Hyderabad - 500 072.

16-10-2016 నుండి 22-10-2016 రాశిఫలం



మేషం: Aries(అశ్విని, భరణి, కృత్తిక - 1) : దన ధాన్య అభివృద్ధి, నూతన వస్త్రప్రాప్తి. బంధువుల నుండి సహకారం లభిస్తుంది. ఆకస్మిక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కావున సాహస, ప్రమాదకరమైన వృత్తులలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఆదాయం పెరుగుతుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.



వృషభం: Taurus (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2):
రోహిణి, మృగశిర - 1,2):: సొంత తెలివితో ధనం సంపాదిస్తారు. స్పెక్యులేషన్ కలిసివస్తుంది. భార్యతో విభేదాలు. వృత్తిలో అభివృద్ధి అధికశాతమే. పోటీదారులపై విజయం సాధిస్తారు. విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరిగి విద్యలో అనుకున్న లక్ష్యం సాధిస్తారు.



మిధునం: Gemini (మృగశిర -3,4
,వైద్యసేవలు అవసరం అవుతాయి. రాజకీయ నాయకులకు వారి సేవలకు తగిన గుర్తింపు వస్తుంది. వ్యవసాయదారులు ఆశించిన ఫలితం దక్కుతుంది. వ్యక్తిగత ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం.



కర్కాటకం: Cancer(పునర్వసు -4,
మార్పు జరుగును. కుటుంబంలో ఒకరి అనారోగ్యం ఆందోళన కలిగిస్తుంది. స్థిరాస్తుల అభివృద్ధికి కృషి చేస్తారు. వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తుల లావాదేవీలలో ఆదాయం లభిస్తుంది.



సింహం: Leo (ముఖ, పుబ్బ, ఉత్తర -1)
భోజన సౌఖ్యం తగ్గుతుంది. ఖరీదైన వాహనాలలో ప్రయాణం చేస్తారు. స్త్రీలతో పరిచయం అవుతుంది. తీర్థయాత్రలు చేస్తారు. దైవభక్తి పెరుగుతుంది. ఇతరులను సన్మార్గంలో పెట్టే ప్రయత్నం చేస్తారు. రాజకీయ నాయకులపై ప్రత్యర్థులు ఎదురుదెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తారు.



కన్య: Virgo (ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2)
విద్యార్థులు, నిరుద్యోగులు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అదనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. వారసత్వంగా రావలసిన ఆస్తులు వస్తాయి.



తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3)
